

నేటి దినపత్రిక

ఉత్తరాంధ్ర

సూర్య

www.suryaa.com

గురువారం 20-3-2025 పేజీలు 14

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం




# ఐపీఎల్ మ్యాచ్ ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, మార్చి 19, మేజర్ న్యూస్**

ఈ నెల 24, 30వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరిగే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి సమన్వయం లోపం లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. క్రికెట్ క్రీడాకారులు బస, రవాణా తదితర ఏర్పాట్లపై జాగ్రత్తగా ఉండాలని, వారికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వీక్షకులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని, సాధారణ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, దీనిపై పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీలు, ఏసీప, ఐపీఎల్, జీవీఎంసీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# పట్టు వదలని పంచాయితీ..!

- నాలుగో రోజు ఆక్రమణల తొలగింపు
- ఆనందం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు
- ట్రాఫిక్ చక్కబడేందుకు పోలీస్ సహకరించాలి
- కాలువల దాటిన వ్యాపారంపై దృష్టి పెట్టాలి
- పేట ప్రజల విజ్ఞప్తి

**నరసన్నపేట, మార్చి 19, మేజర్ న్యూస్ :**

నరసన  న్నపేట మేజర్ పంచాయతీ ప్రధాన రహదారి ఆక్రమణలపై పట్టు వదలని విక్రమార్కుడులా ఆక్రమణల తొలగింపు ప్రక్రియను గత నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తూనే ఉంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలపై ఉక్కు పాదం మోపడం పట్ల గ్రామ పంచాయితీ ఈవో, సిబ్బందిపై నరసన్నపేట ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఆక్రమణదారులకు వత్తాసు పలకకపోవడంతో ఎటువంటి ఆటంకం లేకుండా తొలగింపు ప్రక్రియ ముందుకు సాగుతుంది. రోడ్లను ఆక్రమించుకుని వ్యాపార కార్యకలాపాలకు వినియోగించుకుంటున్న వారికి ఈ సంఘటన మింగుడుపడడం లేదు. గతంలో నరసన్నపేట పట్టణంలో ఆక్రమణలపై ఇంత పెద్ద ఎత్తున చర్యలు చేపట్టలేదని, ప్రస్తుతం గ్రామపంచాయతీ అధికారులు

మిగిలింది-2లో






## కలెక్టర్ నిర్ణయం కోసం

# ఎదురుచూపు

**లిఖిత పూర్వకంగా కోరామన్న విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**

**విశాఖపట్నం మార్చి 19, మేజర్ న్యూస్ :**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ యొక్క బడ్జెట్ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరం సంబంధించి ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయాలని మార్చి 15వ తేదీన విశాఖ జిల్లా కలెక్టర్ కు వినతి సమర్పించామని ఆయన ఇ%శీ%తవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ జరుగుతున్నందున మార్చి 22, 29 తేదీల్లో శాసనసభకు మరియు పార్లమెంటుకు సెలవు ఉన్నందున శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు నగరంలో ఉంటారని, ఆ సమయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జీవీఎంసీ ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయాలని, ఆయన నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని మేయర్ తెలిపారు.



## నిబంధనలు పాటించని

# క్వారీ వాహనాలు సీజ్

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, మార్చి 19, మేజర్ న్యూస్ :**

నిబంధనలు పాటించని రాయిని రవాణాచేసే క్వారీ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో అధికారులు, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ లతో రోడ్డు ప్రమాదాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో క్వారీ లారీలు మూలంగా దారుణమైన ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, అధిక లోడుతో వెళ్లి రైల్వే అండర్ బ్రిడ్జి డీకొనడం మూలంగా రైల్లు రాకపోకలకు అంతరాయం కలిగిందని, ఇకముందు ఇటువంటివి జరిగితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తీవ్ర హెచ్చరిక చేసారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు కారణమవుతున్న క్వారీ వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. నిబంధనలు ప్రకారం నడుచుకొనపోతే జిల్లాలో క్వారీ వాహనాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్లు ప్రజల సౌకర్యార్ధం వేయడం జరిగిందని, భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా తిరిగి ప్రజల ప్రాణాలు, ఆస్తులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భారీ వాహనాలు నిబంధనలు మేరకు మాత్రమే సరుకులు తీసుకువెళ్లాలని, అధిక లోడు, మితిమీరిన వేగం అనుమతించబడవని తెలిపారు. శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని, వారు కూడా నిబంధనలు పాటించేలా నియంత్రించాలన్నారు. వాహనాలు అరవై కిలోమీటర్లకు మించి వేగంతో వెళ్లకూడదని, క్వారీలు ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే పనిచేయాలన్నారు. పట్టణం లోనికి, ఇతర మార్గాలలోనికి ప్రవేశించకుండా వారికి నిర్దేశించిన మార్గంలో మాత్రమే రవాణా చేయాలని తెలిపారు. రాంబిల్లి నావల్ బేస్, జాతీయ రహదారుల అధికారులు వారికి అవసరమైన మెటీరియల్ తీసుకొని అధికలోడుతో వచ్చే వాహనాలను నియంత్రించాలని, వారు కూడా వాహనాల రవాణాపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనుమతి లేని మైనింగుపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని గనులశాఖ అధికారులను, అక్రమ మైనింగు సమాచారం అందించని క్షేత్ర స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అధికలోడు, అధికవేగం, రాంగ్ రూట్ లో ప్రయాణించే వాహనాలను పై చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ, రవాణాశాఖ అధికారులకు తెలిపారు. తీసుకున్న చర్యలపై వారం రోజులలో నివేదిక సమర్పించాలన్నారు. క్వారీల నుండి భారీ వాహనాల రవాణాకు ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మార్గం పనులు త్వరగా మొదలు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, డిఎస్పి వి.మోహనరావు, జిల్లా రవాణా అధికారి మనోహర్, పంచాయతీ రాజ్ ఇఇ కె.వి. నాయుడు, మైన్స్ అండ్ జియోలజీ సహాయ సంచాలకులు ఎం. శ్రీనివాసరావు, రెవిన్యూ, విజిలెన్స్, పోలీసు, రవాణాశాఖ సిబ్బంది, క్వారీలు మరియు లారీల యజమానుల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 30న లక్ష్మీనరసింహ స్వామి

# చందనోత్సవం

- ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు



**విశాఖపట్నం, మార్చి 19, మేజర్ న్యూస్**

ఏప్రిల్ 30న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం జరగనుందని, సంబంధిత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్లాట్ల ప్రకారం దర్శనాలకు అనుమతించాలని, ఇతర కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. 30వ తేదీ తెల్లవారు ఝూమున 3.30 నుంచి 4.30 గంటల వరకు (గంటపాటు) మాత్రమే అనువంశిక ధర్మకర్త, తితిదే నుంచి పట్టువస్త్రాలు సమర్పించే వారికి, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు, దాతలకు అంతరాలయ దర్శనాలు ఉంటాయని పేర్కొన్నారు. తర్వాత వచ్చే వీఐపీలకు, ఇతరులకు అంతరాలయ దర్శనం కల్పించాలా లేదా అనే అంశంపై రాష్ట్ర అధికారులతో మాట్లాడిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే 29వ తేదీ రాత్రి 6.00 గంటల నుంచే సాధారణ దర్శనాలు నిలిపివేస్తామనే విషయాన్ని భక్తులకు తెలియపరచాలని అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, ఇతర ఏడీసీపీలు, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ఇతర అధికారులతో

..మిగతా 2లో

# పట్టు వదలని పంచాయితీ..!

(మొదటి పేజీ నుంచి)

తమదైన శైలిలో ముందుకు సాగడం పలువురు వ్యాపారులను ఆశ్చర్యానికి గురిచేసింది. రోడ్డుపై ఆక్రమించుకొని, వాటిని అద్దెకిచ్చేవారు కొంతమంది అయితే, వ్యాపార కార్యకలాపాల హోర్డింగులు నడిరోడ్డుపై నిలిపేవారు కొంతమంది, ఇది చాలదన్నట్లు తోపుడు బండ్లు వ్యాపారులకు కూడా అద్దెకిచ్చిన సంఘటనలు పేట పట్టణంలో వెలుగు చూసాయి. గ్రామపంచాయతీ చేపట్టిన తొలగింపు ప్రక్రియతో అదనపు ఆదాయ మార్గాలను కోల్పోయిన వ్యాపారులు ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే ప్రస్తుతం నిర్వహించిన తొలగింపు ప్రక్రియతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోవని, దీనికి పోలీసు వారు కూడా సహకరించి, రోడ్లపై వ్యాపారాలను తొలగించేందుకు చర్యలు చేపడితే పట్టణంలోని ట్రాఫిక్ సమస్యకు తిలోదకం ఇచ్చినట్లు అవుతుందని, కాలువలు దాటి వ్యాపార కార్యకలాపాలను రోడ్లపైకి రానివ్వకుండా పోలీస్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేయాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, వ్యాపార వర్గాలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

# ఏప్రిల్ 30న లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం

(మొదటి పేజీ నుంచి)కలి

సి స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం సాయంత్రం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చందనోత్సవం వేడుకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. టిక్కెట్ల విక్రయ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నగర పరిధిలోని అనుకూల ప్రాంతాల్లో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నిర్ణీత సమయంలోగా టిక్కెట్ల విక్రయాల ప్రక్రియను పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. రూ.1500, రూ.1,000, రూ.300 ధరల మేరకు టిక్కెట్ల జారీ ప్రక్రియను ప్రణాళికాయుతంగా చేపట్టాలన్నారు. టిక్కెట్టుపై హోలో గ్రామ్, వాటర్ మార్కు వచ్చేలా రూపొందించాలని సూచించారు. రూ.1,500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి మాత్రమే నీలాద్రి గుమ్మం వద్ద నుంచి దర్శనానికి అనుమతిస్తారని స్పష్టం చేశారు. అంతరాలయ దర్శనాలను గంటకే పరిమితం చేశామని, అనువంశి ధర్మకర్తలకు, ఇతర అత్యంత ప్రముఖులకు మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. తర్వాత వచ్చిన వారికి అంతరాలయ దర్శనాలు ఉండబోవని తేల్చిచెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది కొండపైకి వాహనాల రాకపోకలను గణనీయంగా తగ్గించాలని, ఆ మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని పోలీసు విభాగ అధికారులకు చెప్పారు. హనుమంతవాక వైపు నుంచి పాత గోశాల వరకు అక్కడ నుంచి అడవివరం వరకు రెండు పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని.. అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని హనుమంతువాక మార్గం వైపు, అడవివరం వైపు వీలైనన్ని పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఈ విషయంపై పోలీసు అధికారులు సంయుక్త పరిశీలన చేసి తుది చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. పరిమిత సంఖ్యలో వెహికల్ పాస్లు జారీ చేయాలని చెప్పారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా కొండ దిగువ నుంచి పైకి తరలించేందుకు.. దర్శనం అయిపోయిన తర్వాత కొండ దిగువన దించేందుకు అనువుగా తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని, ఎక్కడికక్కడ క్యూలైన్లలో విరివిగా తాగునీటి కేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గతం కంటే రెట్టింపు సంఖ్యలో వైద్య శిబిరాలను పెట్టాలన్నారు. మరుగుదొడ్లు ఇతర వసతులు సమకూర్చాలని చెప్పారు. వాహనాల రద్దీని గణనీయంగా తగ్గించేందుకు పాసులను మంజూరు చేయాలని, ప్రయివేటు వాహనాలను కొండపైకి అనుమంతించరాదని స్పష్టం చేశారు. పరిశుభ్రతా చర్యలు పక్కాగా చేపట్టాలన్నారు. ఎక్కడిక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్ని విభాగాల అధికారులు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు. పూర్తి పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**కొండపై అదనపు పార్కింగ్ ప్రదేశం, పోలీస్ ఔట్ పోస్టుపై సూచన**

పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు సింహాచలం కొండపై అదనపు పార్కింగ్ ప్రదేశాన్ని అభివృద్ధి చేయాలని, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేయగా సంబంధిత చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి అనుసంధానం చేస్తూ... సెంట్రలైజడ్ పబ్లిక్ అడ్రస్ సిస్టం పెట్టాలని, కొండ మార్గంలో, మెట్ల మార్గంలో విరివిగా మైక్ హారన్లు పెట్టాలని అధికారులకు సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు ఇతర అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని పటిష్ట ఏర్పాట్లు చేయాలని, చందనోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీస్ కమిషనర్ బాగ్చీ పలు అంశాలపై మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ప్రదేశాల గుర్తింపు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై సూచనలు జారీ చేశారు. సమావేశంలో దేవాదాయ, పోలీసు, జీవీఎంసీ, విద్యుత్, వైద్య, రవాణా, ఆర్టీసీ, రెవెన్యూ తదితర విభాగాల ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఉపాధి హామీ వేతనాలు పై 17వ విడత సామాజిక తనిఖీలు



**బుచ్చయ్య పేట, మార్చి 19, మేజర్ న్యూస్ :-**

మండలంలో నేటి నుంచి ఈ నెల 29వ తేది వరకు మండలంలో గల 35 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ వేతనాలు పై 17వ విడత సామాజిక తనిఖీలు నిర్వహించనున్నారు. ఈ సామాజిక తనిఖీ లో ఒక ఎస్ఆర్పి, 9 మంది డిఆర్పి లతో బృందం తనిఖీ చేయునున్నారు. ఈ సామాజిక తనిఖీ పైన బుధవారం ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, 9 మంది డిఆర్పిల తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ వేతనాలు రూ.15 కోట్ల 56 లక్షలు, ఇతర శాఖాలు ద్వారా రూ.4 కోట్లు తో మొత్తం19 కోట్ల 56 లక్షలు పై తనిఖీలు చేయునున్నారు.

# యలమంచిలి నాయకులను కలిసిన జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు పల్లేల సాయి కిరణ్.



**అనకాపల్లి, మార్చి 19, మేజర్ న్యూస్:**

యలమంచిలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త యు.వి రమణ మూర్తి రాజు, ఉమ్మడి విశాఖపట్నం మాజీ డి.సి.సి.బి అధ్యక్షులు యు. సుకుమార్ వర్మ (తేజ)లను మర్యాదపూర్వకంగా అనకాపల్లి జిల్లా వై.యస్.ఆర్ సి.పి "ఐటీ వింగ్" అధ్యక్షులు పల్లేల సాయికిరణ్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ ఇటీవల అనకాపల్లి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ "ఐటీ వింగ్" అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సందర్భంగా బాధ్యతతో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే భవిష్యత్తు కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడల్లో పాల్గొనడం చదువుకున్న రోజులు గుర్తుకొస్తున్నాయి: ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, మార్చి 19, మేజర్ న్యూస్:**

ఏపీ లెజిస్ట్రేటర్స్ స్పోర్ట్స్ మీట్ 2025 విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతున్న క్రికెట్ పోటీలలో రెండవ రోజు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు. మూడు రోజులపాటు ఈ క్రీడా పోటీలు . స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(%యాూూూ%) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ క్రీడలపై ఉన్న మమకారంతో అందరూ ఎంత ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొని వారి యొక్క నైపుణ్యాన్ని , క్రీడ అభిమానాన్ని చాటుకుంటున్నారని అన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనడం చదువుకున్న రోజులు గుర్తుకొస్తున్నాయని, వయస్సు తో నిమిత్తం లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా స్నేహభావంతో, పాల్గొని పండగ వాతావరణం కనిపిస్తుందని అన్నారు. ఇటువంటి మంచి అవకాశం కల్పించిన రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు శాసన మండల సభ్యులు శాసనసభ్యులు తెలుపుకుంటున్నారని ఒకే వేదికగా అందరూ కలవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఉత్సవాల్లో శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.

# గొలుగొండమండల సర్వసభ్య సమావేశం

## -ఎంపీపీ గజ్జలపు మణి కుమారి అధ్యక్షున




**గొలుగొండ మార్చి 19 మేజర్ న్యూస్**

గొలుగొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గజ్జలపు అధ్యక్షతన మండలంలో సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సమావేశంలో జడ్పిటిసి సుర్ల గిరిబాబు మాట్లాడుతూ అధికారులు తీరు మార్చుకోవాలని అధికారంలో ఏ పార్టీ వారైనా ఉండొచ్చు కానీ సర్పంచులకు కనీసం గౌరవం ఇవ్వవలసిన అవసరం అధికారులకు ఉందన్నారు అధికారులు కనీసం సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ పథకాలు అమలుపరిచే కార్యక్రమాలు సర్పంచులకు తెలియపరచడం లేదని అధికారులు తీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఇప్పటికైనా పంచాయతీలో ప్రభుత్వం నుంచి వచ్చే కార్యక్రమమైనా ప్రారంభించేటప్పుడు సర్పంచ్ కిఅధికారులు తెలియపరచాలని జెడ్పిటిసి సుర్ల గిరిబాబు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ రోజ్ మండల అధికారులు వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు తదిర్ల లు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు

# కోమటపల్లి సచివాలయం లో ఆధార్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ రవికుమార్:



**బొబ్బిలిరూరల్, మార్చి 19: మేజర్ న్యూస్:**

బొబ్బిలి మండలంలో కోమటిపల్లి సచివాలయం లో నిర్వహించిన ఆధార్ క్యాంపు కేంద్రం ను ఎంపిడిఓ పి. రవికుమార్ తనిఖీ చేసారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆధార్ సమస్య పరిష్కారానికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పేరులోనే ఉంది 'విజయం'

## -రాజకీయంలోనే కాదు క్రీడల్లోనూ విజయ కేతనం-

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్ లో పలు క్రీడల్లో విజయం సాధించిన పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, మార్చి 19, మేజర్ న్యూస్ :**

పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర రాజకీయంలోనే కాకుండా క్రీడల్లో కూడా తన ప్రతిభను కనబరిచి తన పేరులోనే విజయం ఉందని నిరూపించుకున్నారు. విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెజిస్టేచర్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా రెండో రోజు జరిగిన పలు క్రీడల్లో విజయం సాధించారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్, సెటిల్ బ్యాడ్మింటన్, షార్ట్ ఫుట్, కబడ్డీ తోపాటు పలు క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి తన జట్లను గెలిపించారు. ఎమ్మెల్యేగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వస్తున్నారు. అలాగే యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ స్పోర్ట్స్ మీట్లో పాల్గొని పలుకు క్రీడల్లో ఆయన రాణించడాన్ని పలువురు అభినందిస్తున్నారు. జట్టు విజయానికి కారణమైన ఎమ్మెల్యే విజయ్ చంద్రను టీం సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు అనేవి శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, యువత క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించవచ్చని సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నిక.



**అనకాపల్లి, మార్చి 19, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (1104 ) సర్వసభ సమావేశం స్థానిక వివేకానంద చారిబుల్ ట్రస్ట్ హాల్లో మంగళవారం రాత్రి నిర్వహించారు. సభ్యులందరూ ఏకగ్రీవంగా అనకాపల్లి బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులుగా పడాల సోమన్న దొర, సెక్రటరీగా అనకాపల్లి నూకరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్కమ్(ఐదు జిల్లాల యూనియన్ సెక్రెటరీ) వి ఎస్ ఆర్ కే గణపతి, రీజినల్ సెక్రెటరీ ఎస్ చిరంజీవులు పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అనకాపల్లి డివిజన్ బ్రాంచ్ కార్యవర్గ సభ్యుల పేర్లను కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ (1104) యూనియన్ అభివృద్ధికి అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలియజేశారు. గతంలో కంటే నేడు టెక్నాలజీ అభివృద్ధి చెందిందని, మన పని చేస్తున్న సంస్థ పై, టెక్నాలజీ లో అందరూ అవగాహన ఉంటేనే, మన సమస్యలు పోరాడి సాధించుకు వచ్చునని ఆయన తెలియజేశారు. మన యూనియన్ ద్వారా ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించామని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వం జిల్లాలు విభజన చేయడం వల్ల మనకు నష్టం వాటిల్లిందని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పోస్టులు ఖాళీలు ఉన్నాయని, వాటిని త్వరగా బర్తి చేయాలని ఆయన తెలియజేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో (1104) యూనియన్ ముందు ఉందని అని తెలియజేశారు. యూనియన్ న్యాయపోరాటాలు చేసి నష్ట పోయిన కార్మికులకు తిరిగి ఉద్యోగం వచ్చేలా చేసింది అంటే అది 1104 యూనియన్ కృషి అని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర యూనియన్ నాయకులకు అనకాపల్లి బ్రాంచ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా పేరపు వెంకట రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఓ. శ్రీనివాసరావు, సి.హెచ్.వి.సత్యనారాయణ, ఆఫీస్ సెక్రటరీగా సిహెచ్ వి. వి కుమార్, కోశాధికారి గా వెంపల శంకర రావు, వైస్ ప్రెసిడెంట్ గా కరణం ఈశ్వరరావు, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఉపాధ్యక్షులు చవితిని నర్సింగ రావు , రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ పి. కుంచుబాబు, యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హిజ్రాను హత్య చేసిన దోషికి ఉరి శిక్ష వేయాలి

## - శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీష్.



**అనకాపల్లి, మార్చి 19, మేజర్ న్యూస్:**

అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా బయ్యవరం అండర్ బ్రిడ్జి వద్ద హిజ్రా శరీర భాగాలను ముక్కలు ముక్కలుగా చేసి హత్య చేయడం ప్రజల్లో తీవ్ర కళకళ రేపిందని, ఇటువంటి హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, హత్య చేసిన సైకోను కఠినంగా సెక్షన్లను పెట్టి ఉరిశిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని శాసన మండలి మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పోలీస్ అధికారులను కోరారు. అనకాపల్లి పట్టణం 80 డివిజన్ లో బోయ వీధికి చెందిన హిజ్రాను చంపిన విషయం తెలుసుకొని బుధవారం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీతో ఫోన్లో మాట్లాడి కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సీఐ ఎస్సైలతో జరిగిన దారుణమైన విషయాన్ని తెలుసుకొని హంతకుడును కఠినంగా శిక్ష పడాలని, మరో సంఘటన జరగకుండా ఉండాలంటే ఇటువంటి వాళ్లకు ఉరిశిక్ష సరియైనదని, అప్పుడే హత్య చేయడానికి భయపడతారని, టెక్నాలజీ పెరిగిపోవడంతో యూట్యూబ్, సినిమాలు, నేర ప్రవృత్తి కలిగిన విషయాలు తెలుసుకుని, మీడియాలో జరిగిన సంఘటనలు కూడా పరిగణలోకి తీసుకొని హత్యలు చేయడానికి భయపడడం లేదని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే, పోలీసులు పర్యవేక్షణ రాత్రి సమయంలో నాగులపల్లి జంక్షన్ నుండి విశాఖపట్నం జంక్షన్ వరకు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని చర్చ జరుగుతుందని దీనిపైన నిఘా పెంచాలని అక్రమ సంబంధాల వల్ల ఇటువంటి చర్యలకు ఎక్కువగా పాల్పడుతున్నారని దోషులకు సరైన శిక్ష పడినప్పుడే ఇటువంటి సంఘటన జరగకుండా ఉండే అవకాశం ఉందని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి సంఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ నుండి ఎస్పీతో మాట్లాడి దోషులకు కఠినంగా శిక్ష పడాలని జరిగిన విషయంపై విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారని నాగ జగదీష్ తెలిపారు. చనిపోయిన హిజ్రా కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని జరిగిన సంఘటన రాష్ట్ర పార్టీకి తెలియజేస్తామని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, బీసీ నాయకులు కాండ్రేగుల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మన ఇంటి పిచ్చుకలను

# మనమే కాపాడుకోవాలి

- ప్రతి ఒక్కరూ పక్షుల కోసం నీరు అందుబాటులో ఉంచాలి
- పిచ్చుకల కోసం గూళ్ళు ఏర్పాటు చేయాలి
- బియ్యం పిండితో ముగ్గులు వేయాలి
- డాక్టర్ ఐ విజయ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ విఎస్ కృష్ణ డిగ్రీ కళాశాల



**విశాఖపట్నం, మార్చి 18, మేజర్ న్యూస్**



మన ఇంటి పిచ్చుకలను మనమే కాపాడుకోవాలి అని డాక్టర్ విఎస్ కృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయ బాబుకోరారు. బుధవారం ఉదయం మద్దిలపాలెంలోని కళాశాల లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ఆధ్వర్యంలో " ప్రపంచ పిచ్చుకల దినోత్సవం" సందర్భంగా పిచ్చుకల కు గూళ్ళు, మంచి నీటి పాత్రలు ఏర్పాటు చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పక్షుల కోసం నీరు అందుబాటులో ఉంచాలన్నారు. పిచ్చుకల కోసం గూళ్ళు ఏర్పాటు చేయాలి. బియ్యం పిండితో ముగ్గులు వేయాలని కోరారు. గ్యాస్ ముగ్గుతో ముగ్గులు వేస్తే పర్యావరణానికి నష్టం అని అన్నారు.

గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాలుగా తాము పిచ్చుకలకు గూళ్ళు, పక్షులు, వన్య ప్రాణులు కోసం మట్టి పాత్రలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిచ్చుకలు ప్రకృతి ఆధారంగా పండించే పంటలకూ, మానవాళి మనుగడకూ ఉపకరిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, బోటనీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎస్ పద్మావతి, టీచింగ్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎం హెచ్ డి పద్మావతి, డాక్టర్ స్వామినాయుడు, డాక్టర్ రామలక్ష్మణ్, సుజాత, ఆంధ్రా యూనివర్సిటీ సోషల్ వర్క్ విద్యార్థులు కేదార్శి, టి నిఖిత, వి.భానుప్రసాద్, గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి, ఐ కృష్ణ కుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు.

# కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి.

-గిరిజన ఉత్పత్తులు ప్రభుత్వం కొనుగోలుకు డిమాండ్.- గిరిజన ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్ర. - సిపియం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరావు డిమాండ్.




కొత్తూరు మార్చి 19(మేజర్ న్యూస్ )

గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులు నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈ నెల 25న తల పెట్టిన ధర్నా విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి గోవిందరావు, ఏ పి వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ పిలుపు నిచ్చారు. గిరిజనుల్లో చైతన్యం తీసుకొని వచ్చేందుకు మండలంలోని మెట్టూరు గూడ , పెద్దగూడ, గొట్టిపల్లి ,భూతల గూడ తో సహా పలు గ్రామాల్లో చైతన్యయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిసిసి మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 2027 వరకుకొనుగోలు చేస్తామని కుదుర్చుకొన్న ఒప్పందం విస్మరించి కొనుగోలు చేయకపోవడం వల్ల గిరిజనులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద తీవ్రంగాదోపిడీకి గురౌతున్నారని వారు ఆరోపించారు.గిరిజన ఉత్పత్తులు ప్రయివేట్ వ్యాపారులకు అమ్మితే పారెస్ట్ డిపార్టుమెంటు అపరాధ రుసుం వేయడం వల్ల గిరిజనులు నష్టపోతున్నారని వారన్నారు.గిరిజన ఉత్పత్తులు ప్రభుత్వం కొనుగోలు చేయక, ప్రైవేట్ వ్యాపారులను అటవీ శాఖ అధికారులు వేదించడం వల్ల వారు కొనుగోలు చేసేందుకు ముందుకు %తీఝుఝుఝు% లేదని ఆరోపించారు.జీడీ పిక్కలు 80 కిలోల బస్తా 16వేల రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని జిల్లాలో షెడ్యూల్ ఏరియా తో కూడిన ఐటీడిఏ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.జిఓ నంబర్ 3ను అమలు చేస్తూ, గిరిజన మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు.

# ఈసర్ల పేట రోడ్డు పనులకు శంకుస్థాపన



ఆమదాలవలస రూరల్, మార్చి 19, మేజర్ న్యూస్

రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ పిఎసిఎస్ చైర్మన్, టిడిపి నాయకులు కూన సత్యనారాయణ అన్నారు. ఆమదాలవలస -పాలకొండ ప్రధాన రహదారి నుంచి ఈసర్ల పేట గ్రామానికి 69 లక్షల రూపాయలతో బీటీ రోడ్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. గత వైసిపి పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఎక్కడ రోడ్లు నిర్మించకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడవకముందే ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, బీటీ రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తక్కువ రోజుల్లోనే నాణ్యత ప్రమాణాలతో ఈసర్ల పేట గ్రామానికి రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

ఆమదాలవలస, మార్చి 19, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో గల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో పోషణ భి, పదాయిబి గురించి అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం అందిస్తున్నట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలను ఈనెల 20,21,22 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ కార్యక్రమాలపై, పౌష్టికాహారం, ఆదర్శిలా, నవచేతన వంటి నూతన విద్య విధానాలపై కార్యకర్తలందరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు కార్యకర్తలు విధిగా హాజరు కావాలని సూచించారు.

# పలు కుటుంబాలకు తమ్మినేని పరామర్శ



ఆమదాలవలస రూరల్, మార్చి 19, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం నిమ్మతొర్లాడ గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రతినిధి సోమరాజు తేజేశ్వరరావు అనారోగ్యానికి గురి కావడంతో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పలు గ్రామాల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆమదాలవలస మండలం నిమ్మతొర్లడ గ్రామంలో ఇప్పిలి ఆదిలక్ష్మి, సేపెన పేట గ్రామంలో సేపేనా సింహాచలం ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం పరామర్శించి, సంతాపం తెలియజేశారు. మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శలో వైయస్సార్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, కొత్తవలస వైస్ సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ కుటికుప్పాల సన్యాసిరావు, నాయకులు బొడ్డేపల్లి మన్మదరావు, ఇప్పిలి శ్రీను, చేపాన కృష్ణ, నక్క కన్నబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన రాజకీయ పార్టీల ఇద్దరు జిల్లా అధ్యక్షులు భేటీ

-మాతల స్వగ్రామం లో దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమటను భేటీ అయిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం. -జిల్లాలో సమన్వయం తో కలసి పనిచేయాలని నిర్ణయం.-నామినేటెడ్ పోస్టులు తదితర అంశాలపై చర్చించిన ఇద్దరు అధ్యక్షులు.



కొత్తూరు మార్చి 19(మేజర్ న్యూస్ )

రెండు ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు కొత్తూరు మండలం మాతలలో కలమట స్వగృహం లో బుధవారం సాయంత్రం దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ తో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు భేటీ అయ్యారు. ఒకరు కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ కి అధ్యక్షులు కాగా మరొకరు రాష్టంలో అధికారం లో దేశం పార్టీకి అధ్యక్షులు గా పనిచేస్తున్నారు. జిల్లాలో మూడు పార్టీలు సమన్వయం తో పనిచేయాలని , కూటమి పార్టీల నిర్ణయం మేరకు జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ వేయాలని వారు నిర్ణయించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాలు సమన్వయం తో ప్రజలకు అందేలా కలసి కట్టుగా పనిచేయాలని నిర్ణయించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందేలా చూడాలని నిర్ణయించారు. ఈ కలయిక జిల్లా లో నూతన ఒరవడి కి శ్రీకారం చుట్టానున్నదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ భేటీ లో ఒకరుకొకరు సన్మానించు కొన్నారు. సిరిపురం వెంట కొత్తూరు బీజేపీ మండల అధ్యక్షులు బూరాడ భాస్కర రావు, పాతపట్నం అధ్యక్షులు పడాల షణ్ముఖరావు,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బూపతీరావు, తాడేలా బాబూరావు తదితరులు ఉన్నారు.

# రైతు అధ్యక్షులు కు గ్రామస్తులు అభినందన



కొత్తూరు మార్చి 19(మేజర్ న్యూస్ )

పాతపట్నం నియోజకవర్గం వైసీపీ పార్టీ రైతు అధ్యక్షులుగా ఇటీవల నియమించిన నిమ్మగడ్డ కృష్ణమూర్తి కి ఒంద్రుజోల పంచాయితీ పాలక వర్గం ఘనం గా సన్మానించింది. కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృష్ణ మూర్తి ని రైతు అధ్యక్షుని గా నియమించారు. సన్మాన కార్య క్రమంలో చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్ ప్రతినిధి నాగేంద్ర, తదితరులు పాసల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



సీతంపేట మార్చి 19 మేజర్ న్యూస్

పీఎం జన్ మాన్ పథకం కింద సీతంపేట, భామిని మండలాలకు నూతనంగా మంజూరైన మూడు అంగన్వాడీ కేంద్రాలలో హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు.సీతంపేట మండలంలోని రేగులగూడ, దిగువ బుడగరాయి అంగన్వాడీ కేంద్రాలలో రెండు హెల్పర్ పోస్టులకు ముగ్గురు అభ్యర్థులు హాజరయ్యారు.భామిని మండలంలో మాసగూడ అంగన్వాడీ కేంద్రంలోని హెల్పర్ పోస్ట్ కు ఇద్దరు అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి ఐటిడిఏ పీవో ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఎంపికైన అభ్యర్థులకు తర్వాత సమాచారం అందిస్తామని ఈ సందర్భంగా పీవో అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ టి.కనకదుర్గ, కుసిమి పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శివ శంకర్, సిడిపిఓలు రంగలక్ష్మి, శాంతి భవాని, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పగడ్బెందీగా పరీక్ష లు నిర్వహించండి

## -పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి



సీతంపేట మార్చి 19మేజర్ న్యూస్

సీతంపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

# 8 వ జాతర ఆదాయం 3.28 లక్షలు

-గత ఏడాది కంటే 70 వేల రూపాయలు పెరిగిన ఆదాయం



మక్కువ , మార్చి 19, మేజర్ న్యూస్ :-

శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా 8 వ మంగళవారం ఆదాయం మూడు లక్షల , 28 వేల 71 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎనిమిదవ మంగళవారం ఆదాయం 70 వేల 547 రూపాయల పెరిగిందని ఆయన తెలిపారు. ఈ మేరకు శీఘ్ర దర్శనం వంద రూపాయలు టికెట్ ద్వారా గత ఏడాది 29 వేల రూపాయలు మాత్రమే ఆదాయం రాగ , ఈ ఏడాది ఏకంగా 69 వేల 700 రూపాయలు ఆదాయం రావడం గమనార్హం. ప్రత్యేక దర్శనం 20 రూపాయల టికెట్ ద్వారా గత ఏడాది 50 వేల 480 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది 59 వేల 760 రూపాయలు ఆదాయం వచ్చింది. కేశఖండన 40 రూపాయల టికెట్ అమ్మకాల ద్వారా గత ఏడాది రెండు వేల రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది రెండు వేల 400 రూపాయలు ఆదాయం వచ్చింది. మహా అన్నదాన కార్యక్రమానికి గత ఏడాది ఒక లక్ష , ఐదు వేల 989 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది 92 వేల 11 రూపాయలు ఆదాయం వచ్చింది. లడ్డు ప్రసాదం 15 రూపాయలు అమ్మకాల ద్వారా గత ఏడాది 40 వేల 755 రూపాయలు ఆదాయము రాగ , ఈ ఏడాది 61వేల 950 రూపాయలు ఆదాయం వచ్చింది. అలాగే పులిహోర ప్రసాదం 10 రూపాయలు అమ్మకాల ద్వారా గత ఏడాది 29 వేల 300 రూపాయలు ఆదాయం రాగా , ఏడాది 42 వేల 250 రూపాయలు ఆదాయం వచ్చింది. వేసి ఈ ఏడాది ఎనిమిదవ జాతర ఆదాయం మూడు లక్షల 28 వేల 71 రూపాయలు ఆదాయం వచ్చింది. గత ఏడాది కంటే ఈ ఏడాది 70 వేల 547 రూపాయలు ఆదాయము అధికంగా రావడం విశేషం.

# సాంకేతిక విద్యపై అవగాహనకు ఫీల్డ్ ట్రిప్.

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశాఖపట్నం పయనం.




గుమ్మలక్ష్మీపురం, మార్చి 19 (మేజర్ న్యూస్).

సాంకేతిక విద్య పై అవగాహన కొరకు కంప్యూటర్ విద్యలో మరిన్ని మెలకువలు నేర్చుకునేందుకు విద్యార్థులకు ఎటువంటి ఫీల్డ్ ట్రిప్పులు ఎంతగానో ఉపయోగపడతాయని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ వరం అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంప్యూటర్, మాథ్స్ అధ్యాపకులు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఉన్న గీతం యూనివర్సిటీ ఆంధ్ర యూనివర్సిటీలకు వెళ్లారన్నారు. ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు సాంకేతికతపై అవగాహన కొరకు కంప్యూటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్ కు పంపించామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గీతం యూనివర్సిటీ మరియు ఆంధ్రా యూనివర్సిటీ ఐటి సాఫ్ట్వేర్ ఎక్స్పోర్ట్ జోన్ లను సందర్శించారన్నారు. అలాగే వైజాగ్ లో ఉన్న పలు రకాల సంస్థలను చూసి,కలిసి అక్కడ ఉన్న ప్రొఫెసర్లు సత్యనారాయణ, వెంకట్రావు, గోపి లు చెప్పినటువంటి అమూల్యమైనటువంటి సందేశాలను అవగాహన చేసుకున్నారు. ఈ మేరకు విద్యార్థులు గమనించి కంప్యూటర్ కోర్సులు, వాటి యొక్క ఉపయోగాలు అక్కడ ఉన్నటువంటి నిపుణులు తెలిపిన వివరాలను తెలుసుకున్నారన్నారు. నేటి ఆధునిక యుగం కంప్యూటర్ యొక్క ఆవశ్యకతను కోర్సులు నేర్చుకోవడం వల్ల వచ్చే ఉద్యోగాలు గురించి విశ్వవిద్యాలయంలో ఉన్న ప్రొఫెసర్ వెంకట్రావు, సత్యనారాయణ రావులు తెలిపారు. ఈ డిగ్రీ కోర్సులు అనంతరం పోస్ట్ గ్రాడ్యుయేషన్ యూనివర్సిటీలో చదవాలని విద్యార్థులంతా కోరుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ అధ్యాపకులు అశోక్ కుమార్, మరియు మ్యాథ్స్ అధ్యాపకులు తులసి, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జడ్పీ చైర్మన్ కు పుత్రవియోగం

-స్వర్గీయ చి, ప్రణీత్ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి -శ్రద్ధాంజలి ఘటించిన పార్వతీపురం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు



పార్వతీపురం, మార్చి 19, మేజర్ న్యూస్ :

ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ద్వితీయ కుమారుడు ప్రణీత్ బాబు గత 2020 మే నెలలో ప్రమాదానికి గురై సుమారుగా 4.1/2 ఏళ్లుగా మృత్యువుతో పోరాడి చివరిగా నేడు బుదవారం తుది శ్వాస విడిచారు అని తెలుసుకున్న పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం నుంచి నియోజకవర్గ వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు కలిసి విజయనగరం ప్రదీప్ నగర్ లో గల జడ్పీ చైర్మన్ నివాసానికి చేరుకుని స్వర్గీయ ప్రణీత్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి శోకతప్త హృదయంతో శ్రద్దాంజలి ఘటించి చిన్న శ్రీను కుటుంభానికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గం మండలాలు, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు వెంట పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ కళాశాల చేరికపై అధ్యాపకుల ప్రచారం...

సీతానగరం, మార్చి 19 మేజర్ న్యూస్.



ప్రభుత్వ జూనియర్ కళాశాల సీతానగరంలో అడ్మిషన్ల సంఖ్యను పెంచే క్రమంలో జడ్పీహెచ్ స్కూల్ బూర్జ పరీక్ష కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపల్ ఆదేశాలనుసారం ప్రభుత్వ కళాశాలలో జాయిన్ కావాలని, బలోపేతం చేయాలని ,కళాశాలలో ఉన్న సౌకర్యాలను విద్యార్థులకు వివరించడం జాయిన్ అవ్వటానికి క్యాంపెనింగ్ , నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల జూనియర్ అధ్యాపకులు డి రామకృష్ణ . డి శివకుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఆదేశాలు ఘనం... ఆచరణే అనుమానం...

**-రెచ్చిపోతున్న మద్యం సిండికేట్ మాఫియా -బెల్టు తీయాల్సిందేనని కలెక్టర్ హుకుం-మాములు మత్తులో అధికార యంత్రాంగం -యదేచ్ఛగా బెల్ట్ షాప్ లకు మద్యం సరఫరా**




**పార్వతీపురం, మార్చి 19, మేజర్ న్యూస్ :**

జిల్లాలో పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్న గొలుసు దుకాణాల విషయంలో కలెక్టర్ హెచ్చరికలు ఎంతవరకు సత్ఫాలితాలు ఇవ్వగలవనేది చర్చనీయాంశంగా మారింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు అదేశాలే బుట్టదాఖలు అవుతున్న పరిస్థితుల్లో కలెక్టర్ వార్నింగ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. బెల్ట్ షాపుల అంశంపై కలెక్టర్ ఆగ్రహంలో న్యాయముంది. జిల్లాలో ఇప్పుడు గొలుసు దుకాణాల వ్యవహారం కుటీర పరిశ్రమలా మారిపోయింది. లాభసాటిగా ఉండడంతో వీటిసంఖ్య రోజురోజుకూ విస్తరిస్తోంది. బెల్టుషాపులేని గ్రామం లేదంటే ఆశ్చర్యపోని పరిస్థితి నెలకొంది. మద్యం ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తామని, తొలిసారి పట్టుబడితే ఐదులక్షల పెనాల్టీ, రెండోసారి లైసెన్సు రద్దు అంటూ ప్రభుత్వ హెచ్చరికలను పట్టించుకోకుండా మద్యం దుకాణాల నిర్వాహకులు గొలుసు దుకాణాలకు బాహాటంగానే సరఫరా చేస్తున్నారు. కావలసినంత సరుకును రహస్య ఏజెంట్ల ద్వారా డోర్ డెలివరీ చేయిస్తున్నారు. గొలుసు దుకాణాలు ఎక్కడికక్కడ దర్శనమిస్తున్నా ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్, పోలీసు యంత్రాంగం కనుసన్నల్లో ఈ తతంగం జరుగుతున్నట్టు కనిపిస్తుంది. ఆయా శాఖ ల వారు సీరియస్గా తీసుకున్నట్టు కనిపించడం లేదు. అప్పుడప్పుడు ముందస్తు సమాచారం ఇచ్చి మొక్కుబడి తనిఖీలు చేస్తూ మమ అనిపించేస్తున్నారు. మామూళ్లు షరా మాములుగా నడుస్తున్నాయి. గొలుసు దుకాణాల నిర్వాహకులపై ఉత్తుత్తి కేసులు నమోదవుతున్నాయి. బెల్టుషాపులకు సరఫరా చేసే మద్యం దుకాణాలకు భారీజరిమానా, లైసెన్సు రద్దు అటకెక్కిపోతున్నాయి. కొత్తగా, హెచ్చరికలు బెల్టుషాపులకు వేలంపాటలు కూడా జరుగుతున్నాయి. నేరుగా మధ్యం దుఖానదారులు బెల్ట్ షాప్ లకు మద్యం చేరావేస్తున్నారు. గ్రామాలలో అన్ని రకాల షాప్ లకు మధ్యాన్ని అందిస్తున్నారు. దీంతో గ్రామాలలో వయసు తో సంబంధం లేకుండా మధ్యాన్ని సేవించి ఇంటి వద్ద కుటుంబ సభ్యులు తో రోజు గొడవలు పడుతున్నారు. ఇంత వరకు ప్రశాంతం గా ఉన్న పల్లెలు మద్యం బెల్ట్ షాప్ లు రావడంతో పల్లెల్లో ప్రశాంతత దూరమైంది అనిస్థానికులు చెపుతున్నారు. మద్యం ప్రియులు కూడా బెల్టుషాపులకే జై కొడుతుండడం గమనార్హం. వ్యయప్రయాసలు లేకుండా సీసాపై పదో పాతికో ఎక్కువైనా ఎంత కావాలిస్తే అంత, ఎప్పుడు కావలిస్తే అప్పుడు మందు తమ ఊర్లోనే దొరకడంతో ఖుషీగా కనిపిస్తున్నారు. అలాగే, బెల్టుషాపులను నమ్ముకునే భారీ పెట్టుబడులు పెట్టామని, వాటికి సరఫరాపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తే తీవ్రంగా నష్టపోతామని లైసెన్సీలుచెప్పుకొస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యంత్రాంగాన్ని మేనేజ్ చేసుకుంటూ మూడు క్వార్టర్లు, ఆరు హాఫ్ లుగావ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. మొత్తంగా చూస్తే జిల్లాలో ఇప్పుడు గొలుసు దుకాణం అనేది స్వయం ఉపాధి మార్గంగా మారింది. గ్రామాల్లో పోటీపడి మరీ వీటి సంఖ్యను పెంచేస్తున్నారు. ఇటువంటి సమయంలో కలెక్టర్ కన్నెర్రతో పరిస్థితులు మారుతాయా అనేది ముమ్మాటికీ సందేహమే. ముఖ్యమంత్రి హెచ్చరికలే బుట్టదాఖలు అవుతున్న వైనాన్ని గుర్తుచేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు గొలుసు దుకాణాలను అరికట్టడంలో విఫలమయ్యారని, ఇప్పటికైనా సీరియస్గా తీసుకోకపోతే ఆ బాధ్యతను తాను తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేసిన నేపథ్యంలో సంబంధిత యంత్రాంగంలో మార్పు వస్తుందేమో చూడాలి. గొలుసు దుకాణాలతోపాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనం కూడా విచ్చలవిడిగా జరుగుతోంది. దీనివల్ల ప్రజలకు అసౌకర్యంతోపాటు శాంతిభద్రతల సమస్య కూడా తలెత్తుతోంది. దీనిపైనా కలెక్టర్ స్పందించడంపట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఇది ఎంతవరకు ఆచరణ రూపం దల్చుతుందో వేచి చూడాల్సిందే.

## చౌక ధరలు డిపో ల సమస్యలు ను పరిష్కరించండి

**-అమరావతి రాజధాని లో ఎమ్మెల్యే విజయ చంద్రకు కు ఉమ్మడి జిల్లా ల వినతి**



**పార్వతీపురం, మార్చి 19, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం, విజయనగరం జిల్లాల్లోని చౌకడిపో డీలర్లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తమరు అసెంబ్లీలో మాట్లాడి తమకు న్యాయం చేయాలని పార్వతీపురం,విజయనగరం జిల్లాలోని చౌక డిపో డీలర్లు ఎమ్మెల్యే విజయచంద్రకు అభ్యర్థించారు. ఈ సంఘ నాయకులు అమరావతిలో ఎమ్మెల్యేని కలుసుకొని బుధవారం వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ యూనిట్ గానూ, మునిసిపాలిటీలో వార్డు యూనిట్ గాను, కార్పొరేషన్లో ఒక డివిజన్ యూనిట్ గాను తీసుకొని రేషనైలైజేషన్ చేసి అందరికీ సమానంగా కార్డులు కేటాయించిన అనంతరం బైఫర్గేషన్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. జీ ఓ నెంబర్ 35/2007 ప్రకారం డీలర్ల వయోబిలిటీని పరిగణనలోకి తీసుకుని అప్పుడున్న బిపిఎల్, ఏపిఎల్ కార్డుల ఆధారంగా సవరణలు చేయాలని వారు కోరారు.

## మన్యం జిల్లాలో 400 హై రిస్క్ గ్రామాలు గుర్తించాం.

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేదు.- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కరరావు.**



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 19 (మేజర్ న్యూస్).**

పార్వతీపురం మన్యం జిల్లాలో 400 హై రిస్క్ మలేరియా గ్రామాలను గుర్తించామని, ప్రస్తుతానికి జిల్లాలో మలేరియా కేసులు నమోదు లేవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.భాస్కరరావు అన్నారు. బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, పార్వతిపురం మన్యం జిల్లాలో గత ఏడాది 400 వరకు మలేరియా కేసులు నమోదు అయ్యాయని, దానికి గాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మలేరియా కిట్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని అన్నారు. ఈ ఏడాది మలేరియా కేసులు పెద్దగా నమోదు కాలేదని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు మూడున్నర లక్షల నుండి నాలుగు లక్షల వరకు దోమతెరలు తెప్పించేందుకు ప్రపోజల్స్ పంపించామని, వచ్చిన వెంటనే ఏజెన్సీలో పూర్తిస్థాయిలో పంపిణీకి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే జిల్లాలో మలేరియా పాజిటివ్ కేసులు నమోదు కూడా లేవని అన్నారు. ఇప్పటివరకు ఏడాదిలో రెండుసార్లు గిరిజన గ్రామాల్లోనూ,గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాల్లో ఏ ఎల్ ఓ 5% ద్రావణాన్ని పిచికారి చేపడుతున్నామని, ఈ ఏడాది మూడుసార్లు ఏఎల్ఓ 5% పిచికారి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జూన్, జూలై నెలలో మలేరియా మాసోత్సవాలు నిర్వహిస్తుంటామని, ఆ సమయంలో దోమతెరలు పంపిణీ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. జిల్లాలో 16 మంది వైద్యులు ఉన్నత చదువులు (పీ.జి) చదివేందుకు వెళ్లిన మేరకు ఆ పోస్టులు మరో మూడు నెలలో వారిచే భర్తీ కానున్నాయని అన్నారు. ఎక్కడైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే తమకు సమాచారం అందజేయాలని ఆయన కోరారు. ఈయన వెంట జిల్లా ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం కోఆర్డినేటర్, సాసా జిల్లా ప్రోగ్రాం డైరెక్టర్ పి. జగన్మోహన్రావు, వైద్యులు దుర్గాప్రసాదరావు, రవికుమార్, అభిలాష్, డాక్టర్ రమ్య, డాక్టర్ త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు మధ్య దారిలో ఆగిపోకుండా చూడండి.

**-నిడగల్లు, కూనేరు(నైట్ హాల్ట్) గ్రామాలకు బస్సులు నడపండి -ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి -కాలం చెల్లిన బస్సులతో సేవలు ఆపండి -వేసవిలో బస్సు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి-విశాఖకు కండిషన్ లో ఉన్న బస్సులు నడపాలి -పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**పార్వతీపురం, మార్చి 19, మేజర్ న్యూస్ :**

ఆర్టీసీ బస్సులు మధ్యదారిలో ఆగిపోకుండా చర్యలు చేపట్టాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతిపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు బుధవారం పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఈవీకేఎస్ దుర్గ తో ఆర్టీసీ బస్సుల సేవలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతానగరం మండలం నిడగల్లు గ్రామానికి ఆర్టీసీ బస్సును నడపాలని కోరారు. అలాగే కోనేరు గ్రామానికి నైట్ హాల్ట్ సర్వీసు కల్పించాలన్నారు. కొన్ని రూట్లలో ఆదాయం రాకపోయినప్పటికీ ప్రభుత్వ సంస్థ కాబట్టి ప్రజలకు సేవలు అందించాలన్నారు. లాభాలు వచ్చే రూట్లలోనే బస్సు నడుపుతామనడం సరికాదన్నారు. ఆర్టీసీ సేవలు అంది ఒక పోవడం వల్ల ప్రజలు ఆటోలకు వెళ్తున్నారన్నారు. దానివల్ల రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతుండడం ప్రజలు మృత్యువాత పడటం, అంగవైకల్యం చెందటం జరుగుతుందన్నారు. పార్వతీపురం జిల్లా కేంద్రం కావడంతో జిల్లాలోని ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం తరచూ జిల్లా కేంద్రానికి వచ్చే అవసరం ఉందన్నారు. కాబట్టి జిల్లాలోని అన్ని మండలాల గ్రామాలకు దాదాపు ఆర్టీసీ సేవలు అందించాలన్నారు. దానికి తగ్గట్లు బస్సులు సమకూర్చాలన్నారు. ఇటీవల బస్సులు టైర్లు పెళ్లిపోయి, మరమ్మతులకు గురై పలుచోట్ల మధ్యదారిలో ఆగిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కాబట్టి కాలం చెల్లిన కిలోమీటర్లు పూర్తయిన బస్సులతో సేవలు నిలిపివేయాలన్నారు. ఎందుకంటే ప్రమాదం జరిగితే ప్రయాణికులు ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. స్పేర్ పార్ట్స్ తెప్పించి బస్సులకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలన్నారు. విశాఖపట్నంనకు నడిపే బస్సులు కండిషన్ తో కూడినవి కేటాయించాలన్నారు. సకాలంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఆర్టీసీ బస్సులు వలన రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రయాణికులకు భద్రత కల్పించాలన్నారు. మహిళా ఉద్యోగుల రెస్ట్ రూమ్ పరిశుభ్రంగా ఉండేలా, మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. పబ్లిక్ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాటికి పై కప్పు వేయించాలన్నారు. వేసవి సందర్భంగా డిపోలో, గ్యారేజీలో నీటి సదుపాయం కల్పించాలన్నారు. రాత్రిపూట కాంప్లెక్స్ ప్రాంగణంలో అసాంఘిక చర్యలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ మెరుగైన సేవలు అందించాలని కోరారు. వేసవిలో మరింత అప్రమత్తంగా వ్యవహరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమం పార్వతీపురం ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన డిపో మేనేజర్ సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## అంటిపేటలో " పొలం పిలుస్తుంది "



**సీతానగరం మార్చి 19 మేజర్ న్యూస్..**

మండలం, అంటిపేట గ్రామం లో వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ మేరకు ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులతో వేసంగి పంటల వివరాలను గురించి చర్చించారు,నవధాన్యాలు,తృణధాన్యాలు సాగును పెంపొందించాలని రైతులకు సూచించారు,దీనివలన నేల సారం పెరగడంతో పాటు రైతుకు లాభం చేకూరుతుంది అని సూచించారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా యంత్ర సేవలో ట్రాక్టర్ తాలూకా పరికరములు,దమ్ము సెట్, దుక్కి సెట్, రోటవేటర్స్, పవర్ టిల్లర్స్, పవర్ వీడర్స్, వరి నూర్పిడి పరికరం,స్ప్రేయర్లు వంటి పరికములు రాయితీ పై రైతులకు అందించడం జరుగ్నుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి %ం%. అవినాష్ ,గ్రామ వ్యవసాయ సహాయలకులు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**-పెదగుడబ అంగన్వాడి కేంద్ర%శీ%లో చిన్నారులకు అన్నప్రాసన**

**-అంగన్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**గరుగుబిల్లి, మార్చి 19,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని పెదగుడబ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంను నిర్వహిం చారు. ఈసందర్భంగా అన్నప్రాసన కార్యక్రమంకు అవసరమైన సామాగ్రిని అంగన్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ సమకూర్చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్ర మ%శీ%ను నిర్వహించారు. ఈసందర్భం గా అంగన్వాడి వర్కర్ గౌరమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం లోని పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమమును నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు. కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ సూప ర్వైజర్ రౌతు లక్ష్మి సూచనలు,సల హాలు,మేరకు కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందని తెలిపా రు.

## రేషన్ కార్డులు వినియోగదారులకు ఈకెవైసి తప్పనిసరి

**-మండల తహసిల్దార్ పి బాల వెల్లడి -రేషన్ కార్డుల్లో ఉన్న సభ్యుల%శీ%దరూ ఈకెవైసి చేయించుకోవాలి-త్వరితగతిన ఈకెవైసి పూర్తి చేసేందుకు డీలర్లు చర్యలు చేపట్టాలి...తహసిల్దార్ పి బాల**

**గరుగుబిల్లి,మార్చి19,మేజర్ న్యూస్:**



ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుల వినియోగదారులకు సంబంధించి డీలర్లు ఈకెవైసి త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని మండల తహసిల్దార్ పి బాల వెల్లడించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 25 గ్రామపంచాయతీల పరిధిలోని డీలర్లు రేషన్ కార్డులోని కుటుంబ సభ్యులందరి కి ఈకెవైసి చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈకెవైసి చేయించుకొని ఎడల ప్రభుత్వ అందజేస్తున్న నిత్యవసర సరుకులు తీసుకునే అవకాశం లేదన్నారు. ఈనేపథ్యంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకె వైసి చేయించుకోవాలని తెలిపారు.

## కొమ్మినేని కిషోర్ కుమార్ బహుమతులు ప్రకటన.

**సీతానగరం, మార్చి 19 మేజర్ న్యూస్.....**



సీతానగరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-2025విద్యా సంవత్సరం పదోతరగతి పరీక్షలలో అత్యదిక మార్కులు పొంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 5వేలు, 3వేలు, 2వేలు నగదును కీర్తిశేషులు కొమ్మినేని కిషోర్ కుమార్ జ్ఞాపకార్థం ఇవ్వడం జరుగుతుందని కిషోర్ కుమార్ తల్లి కొమ్మినేని లక్ష్మినాగేశ్వరి, కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రతీసంవత్సరం జూన్ 26న కిషోర్ కుమార్ పుట్టినరోజునాడు ఈనగదుబహుమతులను సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం,ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇదిలాఉండగా తమపాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన విద్యార్థులకు కొమ్మినేని కిషోర్ కుమార్ జ్ఞాపకార్థం 10వేలరూపాయల నగదుబహుమతులను ఆమె తల్లి కొమ్మినేని లక్ష్మి నాగేశ్వరి ప్రకటించడంపట్ల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఇల్లా ప్రసన్నలక్ష్మి,ఉపాధ్యాయులు,సిబ్బంది, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## పంచాయతీలు సంపద కేంద్రాల నుండి ఆదాయం సమకూర్చుకోవాలి

**-జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు వెల్లడి -గొట్టివలసలో చెత్త నుండి సంపద కేంద్రంను పరిశీలించిన డి పి ఓ -పాల్గొన్న సర్పంచ్ చంద్రి నాయుడు, ఇఓపిఆర్ డి గోపాలరావు...**



**గరుగుబిల్లి, మార్చి19,మేజర్ న్యూస్:**

గ్రామపంచాయతీల్లో నిర్మా ణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయమును సమ కూర్చు కోవాల్సి ఉందని పార్వతీపు రం మన్యం జిల్లా పంచాయతీ అధి కారి తమర్భ కొండలరావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను బుధవారం జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్ట డం జరిగిందన్నారు. గ్రామ పంచాయ తీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయా రీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొ న్నారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాలని తెలి పారు. ఈపరిశీలనలో గ్రామ పంచా యతీ సర్పంచ్ బోను చంద్రినాయు డు,ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాల రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పువ్వల శిరీష,తదితరులు పాల్గొ న్నారు.

## ఉల్లిభద్రలో ఘనంగా అగ్నిగంగమ్మ పండుగ

**-అగ్నిగంగమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**గరుగుబిల్లి,మార్చి19,మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామం లో బుధవారం అగ్నిగంగమ్మ పండు గను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామం నుంచి అగ్నిగంగమ్మ గుడి వరకు మేళతాళాలతో భక్తులు తరలి వెళ్లారు. అదేవిధంగా అగ్ని గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు.

# ప్రవేటు ఆసుపత్రులు వైద్యారోగ్య శాఖ మార్గదర్శకాలు పాటించాలి

## -ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యంతో సమావేశంలో సూచనలు చేసిన డిఎంహెచ్ఓ




**పార్వతీపురం,మార్చి19, మేజర్ న్యూస్ :**

వైద్యారోగ్యశాఖ నిర్దేశించిన మార్గదర్శకాలు,నిబంధనలను ప్రైవేటు ఆసుపత్రులు అమలు చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ఈ మేరకు జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యంతో సమావేశాన్ని బుధవారం స్థానిక ఎన్జీఓ హోమ్ నిర్వహించారు.ఆసుపత్రులలో నిర్వహించిన ప్రతీ ప్రసవానికి/కాన్పుకి సంబంధించిన పూర్తి వివరాలు హెచ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. ప్రసవం తర్వాత జనన ధ్రువ పత్రాన్ని వారికి అందజేయాలన్నారు.కాన్పుల వివరాల నమోదు రికార్డు అయిన పార్చురిషన్ రిజిస్టర్ అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఒకే విధంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ఎన్ని సాధారణ మరియు సీజేరియన్ డెలివరీలు నిర్వహించారో ఆసుపత్రుల వారీగా రికార్డుల్లో పరిశీలించారు. సీజేరియన్ డెలివరీ నిర్వహణకు తగు కారణాలు ఉండాలని,అలాగే శస్త్ర చికిత్స సమయంలో అనస్థీషియా వైద్యులు అందుబాటులో తప్పనిసరిగా ఉండాలన్నారు.స్కానింగ్ నిర్వాహకులు పిసి%ఉ%పి.ఎన్.డి.టి యాక్ట్( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషిద్ధ చట్టం) ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.అందుకు సంబంధించి నిర్దేశించిన కొలతలు ఉన్న పోస్టర్ ను అక్కడ ప్రదర్శించాలన్నారు. అలాగే ఆరోగ్య పరీక్షల రుసుము వివరాలు ఆసుపత్రిలో ప్రదర్శించాలన్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ పక్కగా ఉండాలన్నారు.డెంగ్యూ జ్వర తుది నిర్ధారణ నిర్దేశించిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా పిఎల్. రఘుకుమార్,ఐఎంఎ ప్రెసిడెంట్ యాళ్ళ. వివేక్,డిఎస్ఓ శంకర్, డెమో లు యోగీశ్వరరెడ్డి,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో ముగిసిన మండల మహోత్సవ కార్యక్రమం

## -శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు-దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి వి సూర్యనారాయణ -పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు -పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ...ఈవో సూర్యనారాయణ




**గరుగుబిల్లి,మార్చి19,మేజర్ న్యూస్:**

తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆల యంలో నిర్వహించిన మండల మహోత్సవ కార్యక్రమాలు బుధవా రంతో ముగిశాయి.మండల మహో త్సవం కార్యక్రమంలో భాగముగా దాదాపు 41 రోజులు శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరి గిందని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు.ఈమేరకు బుధవారం అష్టోత్తర శత కలశ అర్చన, పంచా మృతాభిషేకం, విశేషహోమము, పూర్ణాహుతి, కార్యక్రమమును నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మధ్యాహ్నం ఆలయ ప్రాంగ ణంలో భక్తులకు అన్నప్రసాద విత రణ కార్యక్రమమును నిర్వహించా మని ఈవో సూర్యనారాయణ పేర్కొ న్నారు.

# గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

## -పాచిపెంటలో పర్యటించిన ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీ వాస్తవ,



**పాచిపెంట, మార్చి 19, మేజర్ న్యూస్:**

మండలంలో ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి మరియు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా పాచిపెంట మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన అక్కడి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాల అమల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో అందుతున్న వసతులను ఆరా తీసిన ఆయన విద్యార్థులకు నాణ్యమైన విద్యను, ఆహారాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. తదుపరి అదే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రోగులను ఆప్యాయంగా పలకరించి, సమస్యను అడిగి తెలుసుకోవాలని వైద్యులకు పీఓ సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22 నుండి కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరణ.

## - కేజీబీవీ ప్రిన్సిపల్: జొన్నాడ సంధ్య.

**సీతానగరం మార్చి 19 (మేజర్ న్యూస్)**



మండలంలో జోగింపేట కేజీబీవీల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8,9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపల్: జొన్నాడ సంధ్య తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయని అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని . ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు %ష్ట్రజూం://ఖజూన్రఎజ.ఖజూఎటంం.ఱఅ%/ సైట్ ద్వారా పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని . ఎటువంటి సందేహాలు ఉన్న నేరుగా వచ్చి కళాశాలలో అడగొచ్చని తెలిపారు

# టెన్త్ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన ఎంపీడీవో రామకృష్ణ



**బాడంగి, మార్చి 19, మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో రెండు కేంద్రాల్లో జరుగుతున్నటువంటి 10వ తరగతి పరీక్ష కేంద్రాలను బుధవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు కేంద్రాల్లోనా హిందీ పరీక్ష ప్రశాంతంగా జరుగుతుందని ఆయన అన్నారు బాడంగి హై స్కూల్ లో 166 మంది విద్యార్థులకి 165 మంది హాజరు అయ్యారు.అలాగే గురుకులం లో 139 మంది విద్యార్థులకి 137 మంది హాజరు అయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడుతున్నాయి.ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహణ జరుగుతున్నాయి అని ఆయన తెలిపారు

# కోట్ల ఆర్ధిక సేవ నిరతి

## -గొర్లిపేట మణికంఠ దేవాలయ నిర్మాణానికి రూ. 30 వేల ఆర్థిక సాయం చేసిన కోట్ల రఘు



**పూసపాటిరేగ మార్చి 19 , మేజర్ న్యూస్ :**

ప్రజాహిత కార్యక్రమాలకే కాకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ఆర్థిక సహకారాన్ని అందిస్తూ తన సేవలను నెల్లిమర్ల నియోజకవర్గానికి కూడా విస్తరిస్తూ తాతృత్వాన్ని చాటుకుంటున్నారు పూసపాటిరేగ మండలంలోని కొవ్వాడ పంచాయతీ సర్పంచ్, జనసేన నాయకుడు కోట్ల రఘు. తన సొంత పంచాయతీకి సొంత సొమ్ముతో తాగునీరు విద్య వైద్యం వంటి సౌకర్యాలు కల్పించిన కోట్ల రఘు మండలంలో ఉన్న జాతరోత్సవ కార్యక్రమాలకు కూడా అన్నదానం ఇతరత్రా కార్యక్రమాలకు లక్షలాది రూపాయలు విచ్చిస్తూ స్వామి భక్తిని చాటుకుంటున్నారు. ఇప్పటికే కొవ్వాడ పంచాయతీలు ఉన్న శివాలయానికి అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రూ. 3.50 లక్షలు తన సొంత సొమ్మును కమిటీ సభ్యులకు విరాళంగా ఇచ్చి అభివృద్ధి చేయాలని కమిటీ సభ్యులకు సూచించగా,తాజాగా నెల్లిమర్ల మండలం గొర్లిపేట పంచాయితీకి చెందిన అయ్యప్ప ఆలయం నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని జనసేన నాయకుడు కోట్ల రఘును అయ్యప్ప పీఠం కమిటీ ఆశ్రయించింది. దీనితో జనసేన నాయకుడు కోట్ల రఘు స్పందిస్తూ తన వంతు ఆర్థిక సాయం గా రూ. 30000 అయ్యప్ప సేవాపీఠం కమిటీ నిర్వాహకులకు బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మణికంఠ పీఠానికి చెందిన గురు భవాని వెంకటలక్ష్మి నరసింహం, గొర్లిపేట సర్పంచ్ నడుపూరు పరిశినాయుడు,కమిటీ సభ్యులు పిన్నింటి పాపు నాయుడు, నడుపూరు శ్రీను,తాళ్లపూడి అప్పలనాయుడు, పిన్నింటి చంద్రరావు, పప్పల రామనాయుడు, పిన్నింటి వెంకటేష్ పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్ రుణాలకు ధరఖాస్తు చేసుకోండి

## -దాతల సహకారంతో హాస్టళ్ల మరమ్మతులు -రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ యశస్వి




**విజయనగరం బ్యూరో ,మార్చి 19 , మేజర్ న్యూస్ :**

బిసి కార్పొరేషన్ రుణాలకు పెద్ద ఎత్తున ధరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన బిసి రుణాలపై జిల్లా బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఛైర్‌పర్సన్ యశస్వి మాట్లాడుతూ, బిసిల్లో పేదలకు ఈ పథకం వరం లాంటిదని పేర్కొన్నారు. దాదాపు 145 రకాల యూనిట్లకు ప్రభుత్వం సబ్సిడీని, బ్యాంకులనుంచి రుణాలను ఇప్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యూనిట్లను స్థాపించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ రుణాలపట్ల నాయకులు, కార్యకర్తలు అర్హులకు అవగాహన కల్పించి, ధరఖాస్తు చేయించాలని సూచించారు. ప్రభుత్వపరంగా మీడియా, పాంప్లేట్ల ద్వారా విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. దాతల సహకారంతో బిసి హాస్టళ్లను మరమ్మతు చేయించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా జిల్లా బిసి కార్పొరేషన్ ఈడి పెంటోజీరావు మాట్లాడుతూ, బిసి రుణాలకు ధరఖాస్తు చేసుకొనే విధానం, అర్హతలు, బిసి సంక్షేమశాఖ కార్యకలాపాలు, హాస్టళ్ల స్థితిగతులు, టైలరింగ్ శిక్షణ, ఎపి బిసి స్టడీసర్కిల్ శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలను వివరించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన బిసిలు, ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్య, క్షత్రియ, రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, ఎసి కాపు వర్గాలు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ఈ నెల 22వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏబిసిడబ్ల్యూఓలు ఎం.యశోధనరావు, బి.రాజులమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వికాస్- ఏజిఎల్ కళాశాలలో జాబ్ మేళా

**విజయనగరం టౌన్, మార్చి 19, మేజర్ న్యూస్:**

విజయనగరంలోని పిఎస్ఆర్ కాంప్లెక్స్ ఆవరణలో తిరుమల వైద్యశాల ఎదురుగా ఉన్న వికాస్- ఏజిఎల్ కళాశాలలో ఈ నెల 21న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ శీర రవి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు జరిగే ఈ జాబ్ మేళాలో ఐసాన్ ఎక్స్పీరియన్సెస్ కంపెనీలో టెలి సేల్స్ రిప్రజెంటేటివ్, నిట్ ఐ సి ఐ సి ఐ బ్యాంకులో రిలేషన్షిప్ మేనేజరు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు ఎంపిక జరుగుతుందన్నారు. అలాగే డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ప్రొడక్షన్,మెయింటెనెన్స్ ట్రైనీలు, జూనియర్ ఇంజనీరు, సీనియర్ ఇంజనీరు,జూనియర్, సీనియర్ కెమిస్ట్, హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీసెస్లో బిజినెస్ ఎగ్జిక్యూటివ్, రిలేషన్షిప్ మేనేజరు, ఇసుజు మోటార్స్, ఇండో ఎంఐఎం, పానాసోనిక్, హ్యూందాయ్ మోబిస్ కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపిక ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. పై ఉద్యోగాలకు ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ డిప్లమా, డిగ్రీ,బిటెక్ ఉత్తీర్ణులైన వారు అర్హులు. అభ్యర్థులు 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి. పోస్టును బట్టి నెలకు 12 వేల రూపాయల నుంచి 25 వేల రూపాయల వరకు జీతం, ఇన్సెంటివ్ ఉంటుంది. ఆయా పోస్టులను బట్టి భోజనం, వసతి,రవాణా సౌకర్యం కూడా కల్పిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని డైరెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 70 36 667882, 7799376333 సంప్రదించాలన్నారు.

# కేజీబివిలో 6,11 తరగతులకు దరఖాస్తులు స్వీకరణ.!

## -కేజీబివి పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్యా బేగం.!




**మెరకముడిదాం మార్చి 19 మేజర్ న్యూస్**

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థుల 6, 11 తరగతులకు సంబంధించి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మెరక ముడిదాం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్యా బేగం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆన్లైన్ ద్వారా మార్చి 21 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చని తెలిపారు. అనాధలు, బడి బయట పిల్లలు, బడి మానివేసిన పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు బిపిఎల్ కు చెందిన బాలికలు మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తు చేయుటకు అర్హులని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.%ష్ట్రజూం://ఖజూన్రఎజ.ఖజూఎటంం.ఱఅ%/ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థులు వివరాలు ఫోన్లో గానీ, నోటీసు బోర్డులో అతికించిన సమాచారం ద్వారా గానీ తెలుసుకోవచ్చునని అన్నారు. ఏమైనా సమస్యలు, సందేహాలు ఉన్నచో, విద్యార్థులు 7075159996, 7074059990 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌస్యా బేగం మాట్లాడుతూ మెరకముడిదాం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలు ప్రతి ఏడాది మంచి ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. అన్ని తరగతులకు అవసరమైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రత్యేక తరగతులును నిర్వహించి మంచి ఫలితాలను సాధించుటకు సహచర ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్యా బేగం చేస్తున్న కృషి అభినందనీయం అని విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# నగరపాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణతో పన్ను వసూలు.



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 19, మేజర్ న్యూస్:**

నగరంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న ఎస్ బి టి మార్కెట్లో నగరపాలక సంస్థ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక కార్యాచరణతో పన్ను వసూలు ప్రక్రియను చేపట్టారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ఎస్ బి టి మార్కెట్ అసోసియేషన్ బిల్డింగులో పన్ను వసూలు కై ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ప్రచార వాహనంతో పన్నుదారులకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత జప్తు వాహనంతో సహాయ కమిషనర్ కే అప్పలరాజు, ఇతర రెవెన్యూ సిబ్బంది ప్రతి దుకాణం వద్ద కు వెళ్లి బకాయి ఉన్న ఆస్తిపన్ను వివరాలను తెలియజేస్తూ తక్షణమే చెల్లించాలని పట్టుబట్టారు. దీంతో అనేకమంది తక్షణమే పన్నులను చెల్లించారు. కొంతమంది చెక్కుల రూపంలోనూ ,ఆన్లైన్ ద్వారా పన్నులను చెల్లించారు. దీంతో గణనీయమైన ఆస్తిపన్ను వసూలు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో పది రోజులు మాత్రమే ఉన్నదని కావున ప్రతి ఒక్కరు తక్షణమే బకాయి ఉన్న పన్నులను చెల్లించాలని చెప్పారు. ఈ సంవత్సరం వడ్డీ మాఫీ లేనందున వెంటనే పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# కేజీబివిలో 6 నుంచి 12 తరగతులు వరకు ప్రవేశాలు కొరకు దరఖాస్తులు స్వీకరణ

## -కేజిబివి పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ జి.హరిత

**బాడంగి, మార్చి 19, మేజర్ న్యూస్:**

కేజీబీవీ పాఠశాల మరియు కళాశాలల్లో 6 నుంచి 11 తరగతులు వరకు ప్రవేశాల కొరుకు ఈనెల 22 నుంచి వచ్చే నెల 11వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు అని బాడంగి కేజీబీవీ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ గొట్టాపు హరిత అన్నారు బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అనాధలు, బడి బయట పిల్లలు, బడి మానివేసిన పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు బిపిఎల్ కు చెందిన బాలికలు ఎవరైనా ఉంటే ఆసక్తిగల అర్హులైన బాలికలంతా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు %ష్ట్రజూం://ఖజూన్రఎజ.ఖజూఎట-ంం.ఱఅ%/ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు ప్రశాంతమైన వాతావరణంలో మంచి ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులకు ఉన్నారని ఈ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధిస్తుందని చదువుతోపాటు క్రీడలు యోగ నృత్యం ఆసక్తి ఉన్న అన్ని రంగాల్లోనా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నింటికంటే ఈ పాఠశాలలో మంచి క్రమశిక్షణ నిరంతరం ప్రిన్సిపల్ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత లో మెనూ ప్రాకారం మంచి ఆహారం ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యార్థుల లక్ష్యాలను తెలుసుకుని దాని ప్రకారం చదువులు చెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు పూర్తి వివరాలు కోసం కేజీబీవీలో సంప్రదించవచ్చునని ఆమె అన్నారు

# మహామాయ కార్మికులకు టి బి పై అవగాహన సదస్సు పాల్గొన్న డాక్టర్ అనిల్ కుమార్



**లక్కవరపుకోట మార్చి19: మేజర్ న్యూస్:**

మండలము లోని రెల్లి గౌరమ్మ పేట గ్రామ పరిధిలో గల మా మహామాయ కంపెనీ లో టి బి వారోత్సవాలలో భాగంగా ఎల్ కోట పీ ఎచ్ సి డాక్టర్ అనిల్ కుమార్ కార్మికులకు టి బి వ్యాధి పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ అనేది పొగాకు వాడకం మద్యపానము అధికంగా త్రాగడం వలన కాలుష్యం అధికంగా వుండే ప్రదేశాల్లో రక్షణ పరికరాలు వాడకుండా పని చేయడం వలన పొగ ఊపిరి తిత్తులలోకి వెళ్లి ఊపిరి తిత్తుల్ని పాడు చేయడం వలన అలాగే పౌష్టికాహారం తీసుకోక పోవడం వలన రోగ నిరోధక శక్తీ తగ్గీ ఊపిరి తిత్తులు పని తీరుపై ప్రభావం పడుతుంది అని మానసిక ఒత్తిడి కూడా ఒక కారణమే అన్నారు టి బి శరీరం లో ఊపిరి తిత్తులకె కాకుండా ఇతర అవయవాలకు వచ్చే ప్రమాదం ఉందన్నారు రెండు వారాలకి మించి దగ్గు వున్నా ఆయాసం పెరిగిన జ్వరంగా వున్నా ఆకలి తగ్గిపోయి శరీరం బరువు తగ్గిపోతున్నా టి బి పరీక్ష చేసుకోవాలన్నారు షుగర్ బి పీ వున్నా 60 ఎళ్లు పై బడిన వారికీ టి బి వచ్చే అవకాశం ఉందన్నారు ఎక్కువ జన సమూహాలు కాలుష్యం అదికముగా వుండే ప్రాంతాలల్లో నివసించె వారికీ టి బి వచ్చే అవకాసము ఉందన్నారు టీబీ అంటువ్యాధి కనుక ఈ లక్షణాలు వున్నవారు ఉమ్మి ఎక్షరే వంటి పరీక్షలు చేయించుకోవాలని టీబీ మందులు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందన్నారు ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనదారులకు హీరో మోటార్స్ ఆకర్షణీయ ఆఫర్లు

పూసపాటిరేగ మార్చి19: మేజర్ న్యూస్:



మండలంలోని కోనాడ కూడలి సమీపంలో ఉన్న హీరో షోరూం మోటార్స్ ద్విచక్ర వాహనాలు కొనేవారికి ఆకర్షణీయ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని షో రూమ్ నిర్వాహకులు చినబాబు తెలిపారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసే వారికి ఈనెల 21 నుంచి మూడు రోజులపాటు వాహన రాయితీ సదుపాయాలు అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసే వారికి డౌన్ పేమెంట్ 3999 రూపాయలు చెల్లించి కొత్త వాహనాన్ని వాయిదాలు పద్ధతిలో చెల్లించవచ్చిన అన్నారు. కొనుగోలు చేసే వాహనాలకు 5000 రూపాయల వరకు రాయితీ అందించనున్నట్లు తెలిపారు. వాహనాలు కొనుగోలు తోపాటు పాత వాహనాన్ని ఇచ్చి కొత్త వాహనాలు కొనుగోలు చేసే వారికి లక్కీ డ్రా కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.వాహనాలను కొనుగోలు చేసి ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా షోరూం యజమాని చినబాబు తెలిపారు.

## బైకు, వ్యాను ఢీ...ఇద్దరు మృతి.



దత్తిరాజేరు మార్చి19: మేజర్ న్యూస్:

మండలంలో జాతీయ రహదారిపై కే కొత్తవలస సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తాడేంద్ర వలస గ్రామానికి చెందిన కట్టబోను లక్ష్మణరావు(23) ఆవాల రాము (55)ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఎస్ బూర్జి వలస పోలీసులు అందించిన సమాచారం మేరకు తాడేందోర వలస గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బైకుపై రాంబద్రపురం వైపు వెళు తుండగా, పార్వతీపురం నుండి విజయనగరం వైపు వస్తున్న లగేజ్ పార్సిల్ వ్యాన్, కే కొత్త వలస సమీపంలో బైకును ఢీకొన్న సంఘటనలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాద సంఘటనలో బైక్ పై వెళ్తున్న ఇరువురు అక్కడకక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అన్నారు.

## కే జి బి వి పాటశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం ఎస్ ఓ ప్రవీణ

లక్కవరపుకోట మార్చి19: మేజర్ న్యూస్:

ఎల్ కోట మండల కేంద్రం లోని కస్తూరిబా బాలికల పాఠశాల జూనియర్ కాలేజీ లో 6 వ తరగతి అలాగే ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు అలాగే 7 8 9 10 12 తరగతుల్లో మిగులు సీట్లలో ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల ప్రత్యేక అధికారిని ప్రవీణ బుధవారం తెలిపారు దీనికి సంబందించిన నోటిఫికేషన్ ఉన్నత అధికారులు విడుదల చేసారని ఆమె తెలిపారు ఈ నెల 22 నుంచి ఏప్రిల్ నెల 11 వరకు ఆన్లైన్ లో దరకాస్తు చేసుకోవాలని పేద ఎస్ సి ఎస్ టి బి సి మైనార్టీ అలాగే బి పీ ఎల్ కి చెందిన ఇతర సామాజికి వర్గానికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు తల్లి దండ్రులు లేని అనాథ పిల్లలకు బడి బయట పిల్లలు బడి మానేసిన పిల్లలకి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని ఆమె తెలిపారు

## అంగన్వాడీ కార్యకర్తలకు నవచేతన మరియు ఆదర్శిల కార్యక్రమాలపై శిక్షణా తరగతులు

### -బాడంగి ప్రాజెక్ట్ ఐసిడిఎస్ పి ఓ కే రాజ్యలక్ష్మి

బాడంగి, మార్చి 19, మేజర్ న్యూస్:



ఈనెల 20 నుంచి 22, వతేదీ వరకు అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు ప్రభుత్వం ఆదేశాల మేరకు నవ చేతన ఆదర్శల ( పోసణ బీ పడాయి భీ) శిక్షణా తరగతులు బాడంగి, తెర్లాం, రామభద్రపురంమండలంలో గల అంగన్వాడి టీచర్లందరకు బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు బాడంగి ప్రాజెక్టు ఐసిడిఎస్ పిఓ కే రాజ్యలక్ష్మి తెలిపారు బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మూడు మండలాలకు చెందిన 175 మంది అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న చిన్నారుల అభివృద్ధిని నిర్ధారించడానికి నూతన విద్యా విధానం ద్వారా చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పే విధానం పైన అంతేకాకుండా అంగనవాడి కార్యకర్తల మానసిక ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరుచుట పై శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు బాడంగి మండలం సూపర్వైజర్లు ఏ శ్రీదేవి, వైవి నాగమణి, ఎస్.కె గౌరమ్మ వారితో పాటు ఈ శిక్షణలో మూడు మండలాలకు చెందిన అంగన్వాడీ సూపర్వైజర్లు పాల్గొంటారని కావున మూడు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆమె అన్నారు

## నవధాన్యాల సాగుతో భూసారం పెంపొందించవచ్చు.

### -వ్యవసాయ అధికారిణి అనురాధ.



దత్తిరాజేరుమార్చి19: మేజర్ న్యూస్:

ఖరీఫ్ సాగుకు ముందు నవధాన్యాల సాగు చేపట్టడంతో భూమి సారవంతమౌతుందని మండల వ్యవసాయాధికారిణి అనురాధ అన్నారు. స్థానిక మండల సమైక్య కార్యాలయంలో బుధవారం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ మరియు ప్రకృతి వ్యవసాయ కన్వర్జేషన్ మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడారు. నవధాన్యాల సాగు ద్వారా భూమికి సారవంతం కల్పిస్తూ, జీవ వైవిధ్యం పెంచుకోవచ్చు అన్నారు. నవధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువులు సాగు చేయడం వలన సేంద్రియ పదార్థాలను , సూక్ష్మపోష కాలను పెంపొందించడం వలన రసాయని ఎరువులు తగ్గించవచ్చు అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం అప్పలనాయుడు, ఎం.టి సన్యాసినాయుడు, వి ఏ ఎలు, ఎల్ వన్ .అప్పలనాయుడు, గ్రామ సంఘం వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మీసేవ కేంద్రాల పునరుద్ధరణ:

### -ఎన్టీఆర్ విగ్రహం వద్ద మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బేబినాయన చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న మీసేవ కేంద్రాల ఆపరేటర్లు




బొబ్బిలి,మార్చి19: మేజర్ న్యూస్:

బొబ్బిలి పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద శ్రీ నారా లోకేష్ గారు మరియు శ్రీ బేబీ నాయన గారు చిత్రపటాలకు బొబ్బిలి మీసేవ ఆపరేటర్లు పాలాభిషేకం బుధవారం పాలాభిషేకం చేశారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ జాతీయ కార్యదర్శి శ్రీ నారా లోకేష్ చేసిన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారంగా మీసేవ కేంద్రాలను పునరుద్ధరణ చేయాలని అసెంబ్లీలో చర్చించిన విషయంపై రాష్ట్రస్థాయి మీసేవ కేంద్రాల వ్యవస్థాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కేంద్రాల ద్వారా గతంలో ఎన్నో సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు తిరగకుండా పరిష్కరించే విధంగా ఉండేదని, ఇప్పుడు కూడా పూర్వ వైభవం వచ్చినట్లు చేసి రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాలను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి గౌరవ మంత్రి శ్రీ నారా లోకేష్ విజ్ఞప్తి చేయడంపై మీసేవ కేంద్రం రాష్ట్ర, జిల్లా స్థాయి నిర్వాహకులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఐటి శాఖకు అనుసంధానం చేయడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.బొబ్బిలి పట్టణంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు శ్రీ రాంబర్కి శరత్, పలువురు మీసేవ ఆపరేటర్స్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెనూను తప్పనిసరిగా పాటించాలి.

రామభద్రపురం,మార్చి19: మేజర్ న్యూస్:

అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో రత్నం సూచించారు. బుధవారం మండల పరిధిలోని కొట్టక్కి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు రుచికరమైన వేడి ఆహారం అందించాలన్నారు. రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే అంగన్వాడీ స్టాకు రిజిస్టర్ను పరిశీలించారు. పిల్లల సామర్థ్యాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటిం చాలన్నారు. అలాగే గర్భిణులు, బాలితంతలకు ఏ మేరకు పౌష్టికాహారం అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఆకుల ప్రవీణ్ కుమార్, మం డలపరిషత్ జూనియర్ అసిస్టెంట్ చిట్టూరు శ్రీనివాసరావు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మంచి వారదిగా పనిచేస్తాను

### -ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు

రామభద్రపురం, మార్చి19: మేజర్ న్యూస్:



ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మధ్య వారదిగా పనిచేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి తనవం తు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. ముఖ్యంగా పీఆర్సీ సాధనలోను, ఇతర సవ ఎస్యలపరిష్కారంలోనూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని సూచించారు. తన గెలుపునకు పనిచేసిన ఉపాధ్యాయులు అందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బొప్పే రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడును దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ యూనియన్ నాయకులు సువ్వాడ వెం కటప్పలనాయుడు, డోకల రఘురాంనాయుడు, గున్నరాజు, గేదెల ముసలయ్య, వైఎల్. నాయుడు, చింతల వెంకటరావు, గంగాధరరావు, వసంతుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడుఎల్ టి సి లో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా

### - ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

బాడంగి, మార్చి 19, మేజర్ న్యూస్:



ఈనెల 20నుండి 27వ తేదీ వరకు 8రోజులు పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందినఎస్ డబ్ల్యూ పిసి షేడ్స్ లో పనిచేస్తున్నటువంటి మరియు పంచాయతీ కార్యదర్శులకు తడి చెత్త పొడి చెత్త వాటిని వేరు చేస్తూ సేంద్రీయ ఎరువు తయారు చేసే విధానం పైన ఎల్ టి సి లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా కోటిపల్లి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద నిర్వహించే శిక్షణా కార్యక్రమం కు గురువారం(నేడు) ఉదయం 10 నుండి ప్రారంభించబడే ఈ కార్యక్రమానికి వారంతా హాజరు కావాలని ఆయన కోరారు కోటిపల్లి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ లోకల్ ట్రైనింగ్ సెంటర్ గా ఎంపిక కావడం జరిగింది .ఇకపైన ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ పైన ఏదైనా శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లయితే మన నియోజకవర్గ మొత్తం అనగా 4 మండలాలు కూడా ఈ కోటిపల్లి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ లోనే నిర్వహించడం జరుగుతుంది. గురువారం జరిగే ఈ శిక్షణ కార్యక్రమానికి క్లాప్ మిత్రాలు అలాగే పంచాయతీ కార్యదర్శులు హాజరవ్వాలని కోరారు 13 పంచాయితీలకు సంబంధించిన కార్యదర్శులు క్లాప్ మిత్రలు హాజరడం జరుగుతుందని ఆ తర్వాత బొబ్బిలి మండలం నుండి రామభద్రపురం మండలం నుండి మరియు తెర్లాం తదితర మండలాల నుండి వచ్చేటటువంటి క్లాప్ మిత్రాలకి కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు

## శ్రీకాకుళం పట్టణ బార్ అసోసియేషన్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన మోటూరు భవాని ప్రసాద్...

శ్రీకాకుళం టౌన్, మార్చి 19, మేజర్ న్యూస్

శ్రీకాకుళం పట్టణ బార్ లో ఎలక్షన్ నామినేషన్లు సీనియర్ న్యాయవాదులు దాఖలు చేశారు , అయితే శ్రీకాకుళం పట్టణ బార్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు అయినా కె. ఈశ్వరరావు, వై .ప్రసన్నకుమార్, ఎలక్షన్ అబ్జర్వ్ అయినా విజయ్ కుమార్ సీనియర్ న్యాయవాది అయినా మోటూరు భవాని ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, దీనిపై నూతన సెక్రెటరీ అయినా మోటూరు. భవాని ప్రసాద్ శ్రీకాకుళం పట్టణ బార్ అసోసియేషన్ లో ప్రాక్టీసు చేస్తున్న సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అదేవిధంగా శ్రీకాకుళం పట్టణ బార్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రథమ చికిత్స చేసి - కాపాడండి

### -రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు.




శ్రీకాకుళం, మార్చ్:19, మేజర్ న్యూస్:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో సీనియర్ ప్రొఫెషనల్ ఫస్టే ఎయిడ్ ట్రైనింగ్ 8 రోజులు (తేదీ 19-03-2025 నుండి 26-03-2025 వరకు) ప్రారంభించడం జరిగింది.జిల్లా నలుమూలల నుండి 20 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్ క్రాస్ ప్రథమ చికిత్స శిక్షకులు, డాక్టర్ శ్రీకాంత్ మరియు ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ, కోఆర్డినేటర్ సత్యనారాయణ చే ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణలో భాగంగా హై బీపీ, గుండెపోటు, సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన, ఆపద సమయాల్లో గాయాలు కట్లు కట్టుట, పాముకాటు, తేలుకాటు, "గుండెపోటు వచ్చిన వారికి ప్రథమ చికిత్స, కరెంట్ షాకు తగిలిన వారికి చికిత్స, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, ఫిట్స్ వచ్చిన వారికి ప్రథమ చికిత్స ఇటువంటి మరిన్ని అంశాలపై శిక్షణ ఇచ్చినారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స నేర్చుకొని ఆపదలో ఉన్నవారి ప్రాణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు కళ్యాణ్, బి.చిన్మయ్ రావు, మరియు రెడ్ క్రాస్ సిబ్బంది ఏ వో. నర్సింగరావు, మేనేజర్ గుణాకర్ రావు, పి.చైతన్య కుమార్ ఇతరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మహిళా కళాశాలలో" సీసీఈ టీం" విజిట్




శ్రీకాకుళం, మార్చి 19, మేజర్ న్యూస్:

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) శ్రీకాకుళం నందు యాన్యువల్ అకడమిక్ ఆడిట్ 2023-24బీ2024-25 సంవత్సరాలకు ఆడిట్ చేయటానికి ఈనెల 17, 18 ,తేదీలలో "సి సిఈ" టీం కళాశాలకు విచ్చేశారు. వచ్చే సంవత్సరంలో "నాక్ "గ్రేడ్ కోసం వెళ్ళబోతున్న కాలేజీలకు "సీసీఈ" నుండి సభ్యులు వచ్చి పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం ఆనవాయితీ . 'నాక్ ' అసెస్మెంట్ కి వెళ్లబోయే ముందు మరలా వస్తారు.దీనిలో భాగంగా సిసిఈ నుండి డాక్టర్ కే .విజయ్ బాబు ఓ.ఎస్. డి. (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) డాక్టర్ టి. జాన్ కిరణ్ ఓ .ఎస్ .డి .(ఆఫీసర్ఆన్ స్పెషల్ డ్యూటీ) మిస్టర్ ఈ. వరప్రసాద్ (అకడమిక్ ఆఫీసర్ )విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు కళాశాలలోని ఆయా డిపార్ట్మెంట్లలోని కరికులర్, కో-కరికులర్, ఎక్స్ట్రా కరికులర్ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.తరువాత లైబ్రరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఐ.క్యు.ఏ.సి మొదలైన శాఖలలో కూడా సంబంధిత రికార్డులను పరిశీలించారు. లోటు ,పాటులను గమనించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. తరువాత విద్యార్థినులతో కూడా మాట్లాడి వారి విషయాలను తెలుసుకున్నారు. రెండు రోజుల పరిశీలన అనంతరం ముగింపు సభలో మాట్లాడుతూ- ప్రస్తుతం కళాశాలకు ఉన్న" ఏ" గ్రేడును నిలబెట్టుకుంటూనే, ఆ గ్రేడ్ పెరిగే దిశగా కృషి చేయాలని "ఆడిట్ టీం" అన్నారు. కళాశాలలో ఉన్న అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా " టీం స్పిరిట్" తో పనిచేస్తున్నారని అభినందించారు. ఇటువంటి అధ్యాపక సిబ్బందికి చక్కని "దిశా నిర్దేశం" చేసి గ్రేడ్ పెరిగే విధంగా కృషి చేయాలని ప్రిన్సిపల్ కి తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. శంకర్ నారాయణ, అకాడమీక్ కో -ఆర్డినేటర్ సిహెచ్. కృష్ణారావు, ఐ .క్యు. ఏ.సి కోఆర్డినేటర్ ఎస్. పద్మావతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీమతి టి. ఆదిలక్ష్మి మరియు కళాశాలలోని అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు..



నరసన్నపేట మార్చి 19 మేజర్ న్యూస్:

నరసన్నపేట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. గత అక్టోబర్ నుంచి భక్తులు అందించిన కానుకల హుండీ ఆదాయాన్ని ఆలయ ఈవో వి.మాధవి, పరిశీలకులు తమ్మినేని రవి, ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో లెక్కింపు ప్రక్రియను నిర్వహించారు. స్వామివారి హుండీ ఆదాయము రెండు లక్షల 50 వేల 56 రూపాయలు చేరినట్టు లెక్కల్లో తేల్చారు. ఈ పర్యవేక్షణలో ఏఎస్ఐ అసిరి నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వమే కార్యకర్తకు భరోసా..

### - సమన్వయకర్త బగ్గు అర్చన.



నరసన్నపేట మార్చి 19 మేజర్ న్యూస్:

నరసన్నపేట పట్టణంలోని 11వ వార్డు పరిధిలో వార్డు సభ్యులు బోయిన సతీష్, క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు గుర్తింపు కార్డులు అందించిన నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని పార్టీ అభివృద్ధిలో భాగస్వాములైన కార్యకర్తలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన బగ్గు అర్చన. పార్టీకి వెన్నుముకైన కార్యకర్తకు భరోసా కల్పించే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్త సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని, గుర్తింపు పొందిన కార్యకర్తలు అందరికీ పార్టీ అండగా ఉంటుందని, నేటి కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కార్యకర్తల కష్ట ఫలితం అమోఘమైనదని, పార్టీ గెలుపుకు అహర్నిశలు శ్రమించిన పార్టీ కార్యకర్తలు, నాయకుల సేవలు ఎనలేనివని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ పార్టీ కుటుంబ సభ్యులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణ, నమోదు తదితర అంశాలపై బిఎల్ఓల కు శిక్షణ:

## - పాల్గొన్న తహసీల్దార్ శ్రీను



**బొబ్బిలి, మార్చి 19: మేజర్ న్యూస్:**

బొబ్బిలి తాహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో బుధవారం సబ్ ట్రెజరీ సెల్లార్ లో, గౌరవ బొబ్బిలి నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి మరియు శ్రీ జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి బొబ్బిలి వారి ఆదేశాలు మేరకు సహాయ ఓటర్ల నమోదు అధికారి మరియు తహాశీల్దార్ ఎం . శ్రీను ఆధ్వర్యంలో బొబ్బిలి మండలంలో ఉన్న అందరూ బూత్ అధికారుల(బిఎల్ఓల)కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీను మాట్లాడుతూ ఫారం 6,7 %ఱ% 8 క్లైమ్ ఫారములను ఏ విధంగా క్వాలిటీ డిస్పోర్ట్ చేయవలెనో అదేవిధంగా ప్యూరిఫికేషన్ ఆఫ్ ఎలక్టర్ రోల్ తదితర ఎన్నికల సంబంధిత అంశములపై బిఎల్ఓల కు వివరించారు. ఆలాగే వీటి పై బిఎల్ఓల కు ఎలాంటి అనుమానం ఉన్న సంభందించిన సహాయం ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ బాలివాడ గౌరి శంకర్రావు తదితరులు పాల్గొన్నా

## సిఐఎస్ఎఫ్ ర్యాలీ కి ఆర్ ఇ సి ఎస్ కాలేజీ ఘన స్వాగతం




**మునగపాక మార్చి 19 మేజర్ న్యూస్**

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (%జ×ూఖీ%) వారు దేశభక్తి, డ్రగ్స్ వాడకం, సేఫ్టీ వంటి వాటి పైన ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో మార్చి నెల 7వ తెరీఖున పశ్చిమ బెంగాల్ లోని భక్కలి నుంచి ప్రారంభం అయిన సైకిల్ ర్యాలీ బుధవారం కశింకోట చేరిన సంధర్భంగా, స్థానిక రాజీవ్ గాంధీ ఆర్ ఇ సి ఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి ఉమాశంకర్,సిబ్బంది, విద్యార్థులు వారికి ఎదురేగి స్వాగతం పలికారు. ర్యాలీలో పాల్గొన్న 79 మంది జవాన్లు విద్యార్థులతో, సిబ్బందితో, గ్రామస్థులతో సంభాషణలు జరిపి సముద్రతీర పరిరక్షణ, డ్రగ్స్ వాడకం వలన జరిగే అనర్థాలు, దేశభక్తి వంటి వాటి పైన అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ మన దేశంలో 9 రాష్ట్రాలలో సముద్ర తీర ప్రాంతాల గుండా 6553 కిలోమీటర్ల మేర సాగుతుంది అని, ఆఖరుగా కన్యాకుమారి చేరుకుంటుంది అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉమా శంకర్ మాట్లాడుతూ, ఎటువంటి బృహత్తర కార్యక్రమం లో మా కలశాలను భాగస్వామిని చేసినందుకు, నిజజీవిత హీరోల కు ఆతిధ్యం ఇచ్చి అవకాశం, కళాశాలకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆనక %జ×ూఖీ% బృందం వారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా శంకర్ గారికి చిరు సత్కారం చేసారు.

# పెట్రోల్ బంక్ లో వార్షిక తనిఖీలు..

**- పేట పెట్రోలు బంకులపై పలు ఆరోపణలు!.- నాణ్యత ప్రమాణాలు లోపం!**

**.- వినియోగదారుల సేవలో పలు లోపాలు!.- వినియోగదారుల ఆవేదన!.**



**నరసన్నపేట మార్చి 19 మేజర్ న్యూస్:**

నరసన్నపేట పట్టణంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును బుధవారం తనిఖీ నిర్వహించిన తూనికలు కొలతలు శాఖ అధికారులు, వార్షిక తనిఖీలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు బోగట్ట.శ్రీ కామేశ్వరి ఎంటర్ప్రైజెస్ పెట్రోల్ బంకులో తనిఖీలు, స్టాంపింగ్ చేపట్టిన తూనికలు కొలతల శాఖ అధికారులు. ఈ తనిఖీలలో శంకర. విశ్వేశ్వరరావు. అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్..( తూనికలు కొలతలు శాఖ) సిబ్బంది పాల్గొన్నారు. పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నామ మాత్రమే:: పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహణపై వినియోగదారులు పేదవి విరుస్తున్నారు. నామమాత్రపు తనిఖీలే అని నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నరసన్నపేట పట్టణంలోని పెట్రోల్ బంకుల నిర్వహణలో గతంలో పలు ఆరోపణలు చోటుచేసుకున్నాయి. నీరు కలిసిన పెట్రోల్ వాహనం లోనికి నింపారని, కొలతలలో తేడాలు ఉన్నాయని, పెట్రోల్ బంకులలో కనీస సదుపాయాలు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ, వినియోగదారులకు అందించవలసిన అనేక రకాల సేవలోపాలు ఉన్నాయని, పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు చర్యలు చేపట్టడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ బంకుల నిర్వహణలో అనేక రకాల మోసాలు జరుగుతున్నాయని, వినియోగదారులకు తీవ్ర నష్టం కలుగుతుందని, తీసుకున్న మొత్తానికి సరిపడా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు జరగడంలేదని వినియోగదారులు వాపోతున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహణలో లోపాలు గుర్తించినట్లయితే కఠిన చర్యలు చేపట్టాలని, బంకు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరించరాదని విజ్ఞప్తి చేస్తున్నారు. తూనికలు కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించేటప్పుడు వినియోగదారులను భాగస్వాములుగా చేస్తే లోపాలు తెలుస్తాయని, పెట్రోల్ బంకులు తనిఖీలు నిర్వహించే సమయాలను బహిరంగపరిస్తే సేవలోపాలుపై వినియోగదారులు అధికారులకు తెలియజేస్తారని, పెట్రోల్ బంకులలో అందించే వివిధ రకాల సేవలు, తనిఖీలు నిర్వహించే సమయాలు, వినియోగదారులకు అనుమానాలు నివృత్తి చేసే అధికారుల ఫోన్ నెంబర్లు, ఫిర్యాదు చేయవలసిన వివరాలను పెట్రోల్ బంకుల్లో ప్రదర్శితమయ్యేటట్టు చూడాలని పలువురు వినియోగదారులు వ్యాఖ్యానించారు.

# కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలి.



**దుంబ్రిగుడ, 19 మేజర్ న్యూస్:-**

కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 6 7 8 9 తరగతులతోపాటు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలను ఈనెల 22 నుంచి చేపడుతున్నట్లు స్థానిక కేజీబీవీ ఎస్ఓ కె భవాని తెలిపారు. అప్లై చేసుకునే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునగపాక లో 104 వైద్య శిబిరం



**మునగపాక మార్చి 19 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన 104 వైద్య శిబిరంలో పిహెచ్సి వైద్యాధికారిణి ఎన్ విమల గిరి వైద్య సేవలు అందించారు, ఈ సందర్భంగా డాక్టర్ విమాలగిరి మాట్లాడుతూ బాలింతలు గర్భిణీలతో పాటు మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాలు తినరాదని, పోషక విలువలతో కూడిన ఆకుకూరలు కాయగూరలు తీసుకోవాలని సూచించారు సర్పంచ్ దిమ్మల అప్పారావు మాట్లాడుతూ ప్రజలు క్రమం తప్పకుండా షుగరు బీపీ పరీక్షల్లో నిర్వహించి ఉచితంగా నెలకి సరిపడా మందులు పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పెంటకోట సత్యనారాయణ, ఎం ఎల్ హెచ్ పి సంతోషి, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు.

## -పట్టించుకోని పంచాయితీ అధికారులు.



**దుంబ్రిగుడ, మార్చి 19 మేజర్ న్యూస్:-**

మండల కేంద్రంలోని వీదుల్లో ఏర్పాటు చేసిన వీధిదీపాలు మిట్ట మధ్యాహ్నం కూడా వెలిగి ఉంటున్నాయి. వీధి దీపాలు అంటే రాత్రుల్లో వెలగాలి కానీ ఇక్కడి మండల కేంద్రంలో మాత్రం 24 గంటలు వెలిగి ఉంటున్నాయి. ఒకవేళ వీధి బల్బులు వెలగకపోతే వెంటనే వేరే బల్బులు అమర్చే అవకాశం ఉండదు. దీంతో రాత్రుల్లో చిమ్మ చీకటిగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రాత్రులో చిమ్మ చీకటిగా ఉంటుండడంతో ఇరుగు పొరుగు గృహాలకు వెళ్లడానికి స్థానిక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి పంచాయతీకి సచివాలయ పరిధిలో లైన్మెన్లు ఉన్నప్పటికీ ఇక్కడి మండల కేంద్రంలో మాత్రం వీధి దీపాలు నిర్వహణకు చర్యలు తీసుకోవట్లేదని స్థానికులు అంటున్నారు. తక్షణమే సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి వీధి దీపాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ, ఎస్సై..

## - ట్రాఫిక్ సమస్యపై స్పందించిన ఎస్సై.- కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు.



**నరసన్నపేట మార్చి 19 మేజర్ న్యూస్:**

నరసన్నపేట మండలంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్. బుధవారం ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రం బందోబస్తు పరిశీలించిన ఎస్సై, అనంతరము పట్టణంలోని పరీక్ష కేంద్రాల పోలీస్ బందోబస్తు పరిశీలించారు. మొదటి రోజు పరీక్ష నిర్వహణ అనంతరము స్థానిక జమ్ము జంక్షన్ వద్ద ఏర్పడిన ట్రాఫిక్ సమస్య బుధవారం ఉత్పన్నం కాకుండా ఎస్సై దుర్గాప్రసాద్ ఆ ప్రాంతంలో పహరా నిర్వహించారు. దీంతో పరీక్ష అనంతరము ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడలేదు, ఎస్సై తీసుకున్న చర్యల పట్ల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేజీబీవీ లో ప్రవేశానికి ఆన్లైన్ దరఖాస్తు ఆహ్వానం.

## - ప్రిన్సిపల్ ఎ.యశోద




**జలుమూరు మార్చి 19 మేజర్ న్యూస్ :**

జలుమూరు కేజీబీవీలో ప్రవేశాలకు ఈనెల 22/3/2025 నుంచి దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ ఏ యశోద తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరానుకు గాను 6వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశము కొరకు, తక్కిన తరగతులలో(7,8,9) మిగులు సీట్లు భర్తీ కొరకు దరఖాస్తులను ఆన్లైన్లో కోరుతున్నాం అని తెలిపారు. అర్హులైన విద్యార్థినీలు %ష్ట్రజూం//ఖజూఎస్త్రఎజ.ఖజూఎటంం.అఅ%/ వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 లోపు దరఖాస్తులను వెబ్సైట్లో సమర్పించాలన్నారు. ఉన్నత విద్యార్హతలు, అనుభవము, అంకితభావము కలిగిన ఉపాధ్యాయుల చే విద్యా భోదన, క్రమశిక్షణకు మారుపేరు కేజీబీవీ అని తెలిపారు. కేజీబీవీలు బాలికలకు అత్యంత సురక్షిత కేంద్రాలని ప్రిన్సిపాల్ యశోద తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం వారి 20,21,22, తేదీలలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు

**మునగపాక మార్చి 20 మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు నవ చేతన ఆదర్శల శిల పోసన బీ పడాబి శిక్షణా తరగతులు మండలంలో గల అంగన్వాడి టీచర్లందరూ తిమ్మరాజుపేట హైస్కూల్లో తేదీ 20,21,22 తేదీలలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి సూపర్వైజర్స్ అన్నపూర్ణ, మేరా బి తెలిపారు, ముఖ్య అతిధులుగా ఐసిడిఎస్ పిడిపిఓ ఇందిరా దేవి, పిడి అనంతలక్ష్మి, ఎంఈఓ లు వేణుగోపాలరావు, శివతమ్మ నాయుడు, పాల్గొంటారని, తప్పనిసరిగా అంగన్వాడి టీచర్లు అందరూ విధిగా హాజరుకావాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు అన్నపూర్ణ,మీ రవి తెలిపారు

# వ్యోమగామి సునీత విలియమ్స్ బూచ్ విల్మోర్ భూమి పైకి సురక్షితంగా చేరిన సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వాగత శుభాభినందనలు




**నర్సీపట్నం మార్చ్ 19 మేజర్ న్యూస్:**

భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ గారికి మరియు బూచ్ విల్మోర్ గారికి భూమి పైకి సురక్షితంగా చేరిన సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వాగతం, శు భాభినందనలు తెలియజేశారు. 14వ రోజు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, సునీత విలియమ్స్ గారు ఈరోజు తెల్లవారుజామున భూమి పైకి సురక్షితంగా తిరిగి వచ్చారని అన్నారు. అంతరిక్షంలో 286 రోజులు గడిపిన సునీత గారు ఇది మూడవ అంతరిక్ష యాత్ర కాగా, ఆమె మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారని తెలిపారు. వ్యోమగామం యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని, శాస్త్రీయ పరిశోధనల పట్ల సునీత గారికి ఉన్న ఆసక్తి, పట్టుదల, క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టేందుకు ఆమె చూపిన ధైర్య సాహసాలు ప్రశంసనీయమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. మానవాళి నిరంతర ప్రగతికి ఇలాంటి ప్రయాణాలు కీలకమైనవి అని ఆయన పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గణేష్ గౌరవం, పద్ధతుల గురించి మాట్లాడడం ఆశ్చర్యకరం

## -నర్సీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం మార్చి 19 మేజర్ న్యూస్**

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గౌరవం, పద్ధతుల గురించి మాట్లాడటం చాలా ఆశ్చర్యకరంగా విడ్డూరంగా ఉందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన నర్సీపట్నంలో మీడియాతో మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల పాలనలో తాను జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్ళినప్పుడు అక్కడ నెలకొన్న సమస్యలపై మాట్లాడితే మాజీ ఎమ్మెల్యే గణేష్ అక్కడ ఉన్న చిల్లర వ్యక్తులచే తనను దూషించారని చెప్పారు. తనను తిట్టిన వారి వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టి సునకానందం పొందారని విమర్శించారు. నూకాలమ్మ గుడికి రూ. 10 లక్షలు సిఎంఆర్ అధినేత ఇస్తే డబ్బులు ఏమయ్యాయని అడిగితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. నూకాలమ్మ, మరిడమ్మ పండుగలు నిర్వహించినప్పుడు స్టేజీ ప్రోగ్రాం లేకుండా చేశారన్నారు. ఒక ఐపీఎస్ ఆఫీసర్ ను స్టేజీ ఎక్కించి ప్రోగ్రాం కు అంతరాయం కలిగించారన్నారు. ఇటువంటి అరాచకాలతోనే ప్రజలు బాపిరాజు కొత్తపల్లిలో కూర్చోబెట్టారన్నారు. సీఎంఆర్ అధినేత శ్మశానాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. స్పీకర్ అయితే నాకేంటి అని మాజీ ఎమ్మెల్యే విమర్శిస్తున్నారని, నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలకే కాకుండా ఆంధ్రప్రదేశ్లోని 175 మందికి ఎమ్మెల్యేలకు అయ్యన్నపాత్రుడు స్పీకర్ అన్నారు. మీ ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లపై పడిన గుంతలను పూడ్చలేని దుస్థితి మీది అని విమర్శించారు. నియోజకవర్గంలో కూటమి హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నర్సీపట్నం నియోజకవర్గానికి నెంబర్ 1 మోడల్ నియోజకవర్గంగా చేయడమే తమ లక్ష్యమన్నారు. అభివృద్ధికి సహకరించాలని నీచ రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు. మీ హయాంలో 10లక్షల రూపాయలు కూడా తీసుకురాలేని పరిస్థితి ఉందన్నారు. క్వారీల గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే గణేష్ లేదని, మాకవరపాలెం మండలం జీ.వెంకటాపురం ఓ క్వారీ యాజమాన్యం ముడుపులు ఇవ్వకపోతే ఈ క్వారీని మూసివేయించలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని సూర్యచంద్ర హితవు పలికారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు కు తానా 24

## - మహాసభకు అధికారిక ఆహ్వానం.......



**నర్సీపట్నం మార్చి 19 మేజర్ న్యూస్:**

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ఆధ్వర్యంలో జులై 3 నుండి 5 వరకు అమెరికా మిషిగాన్ రాష్ట్రం, నోవీ నగరంలోని శుభర్బన్ కలెక్షన్ షోప్లేస్ వేదికగా 24వ తానా మహాసభలు నిర్వహించనున్నారు. ఈ మహాసభలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు నుముఖ్య అతిథిగా ఆహ్వానించేందుకు తానా ప్రతినిధులు ఆయన్ను అసెంబ్లీలో స్పీకర్ చాంబర్ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా తానా కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ళ గంగాధర్, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంట్ర, చందు గొర్రెపాటి, శ్రీనివాస్ నాదెళ్ళ. తదితరులు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి సభ వివరాలను తెలియజేసి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తానా సంస్థ ఉత్తర అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ నార్త్ అమెరికా తెలుగు సమాజానికి సామాజిక, సాంస్కృతిక, విద్యా రంగాల్లో విశేష సేవలందిస్తోంది అని . ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే తానా మహాసభలు భారతీయ వర్గాలలో అతిపెద్ద సదస్సులలో ఒకటిగా నిలుస్తాయి అని ఈ సందర్భంగా తానా మహాసభల చైర్మన్ గంగాధర్ నాదేళ్ళ అన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, వ్యాపార, ఆధ్యాత్మిక, రాజకీయ, వైద్య, ఇంజనీరింగ్, శాస్త్ర రంగాల్లో పేరుపొందిన ప్రముఖులు, కళాకారులు, రచయితలు, సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటారు. ప్రతిసారి దాదాపు 10, వేలు మందికిపైగా తెలుగు ప్రజలు ఈ మహాసభలకు హాజరవుతారు అని వారు తెలిపారు . స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరు వల్ల మహాసభలకు మరింత మన్నన లభిస్తుందని, ఈ సందర్భంగా ఆయన్ను ఆహ్వానించడాన్ని తాము గౌరవంగా భావిస్తున్నామని తానా ప్రతినిధులు తెలిపారు.

## ఈ నెల 22 నుండి కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరణ.

### - కేజీబీవీ ఇంచార్జ్: బొడ్డు చిన్నమ్ములు.

కే కోటపాడు, మార్చి 19 (మేజర్ న్యూస్)



రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8,9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కింతాడ పంచాయతీ శివారు గొల్లల పాలెం లో గల కేజీబీవీ ఇంచార్జ్ బొడ్డు చిన్నమ్ములు ఒక ప్రకటనలో బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు.అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు %ష్ట్రజూం://ఃజూన్ద్రఎఙ.ఖజూఎటం౦.ఱఅ%/ సైట్ ద్వారా పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని చెప్పారు. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడ వచ్చుఅన్నారు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 70751 59996, 7075039990 సంబర్లు సంప్రదించాలని ఇన్చార్జి బొడ్డు చిన్నమ్ములు కోరారు.

## మహాత్మా గాంధీ పూలు మార్కెట్ వేలం 1 కోటి 39 లక్షలు ధరకు దక్కించుకున్న పతివాడ పుష్పలత



ఆనందపురం మార్చ్ 19 మేజర్ న్యూస్

ఆనందపురం మండలం వేములవలస మహాత్మా గాంధీ రోజువారి పువ్వులు మార్కెట్ వేలం బుధవారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం వద్ద నిర్వహించారు. వేలంలో పతివాడ పుష్పలత ఒక కోటి 39 లక్షలకు వేలాన్ని సొంతం చేసుకున్నారు. ఈ వేళలో రెండో పాటదారుడు పతివాడ అప్పలరాజు ఒక కోటి 37 లక్షల 5 వేలు రూపాయలకు వేలం పాటను సాగించగా అదనంగా జీఎస్టీ 25 లక్షల 71 వెయ్యి 500 రూపాయలు చెల్లించాలని, డిపిఓ తెలిపారు. అలాగే అధికారులు సూచించిన మేర ధరల పట్టిక లు ఏర్పాటు చేసి ఆశలు వసూలు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి సత్యనారాయణ, స్థానిక కార్యదర్శి రామకృష్ణ నాయుడు, బాబి, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి కోసం ఈ వారోత్సవాలు, ఎందుకు కట్టాలి స్థూపాలు




కొయ్యూరు మార్చ్ 19మేజర్ న్యూస్ :

కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన గరిమండ వారపు సంతలో బుధవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ జరిగింది. వారపు సంతకు వచ్చిన పలు గ్రామాల గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు వద్దు, గిరిజనుల అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు చేశారు. మావోయిస్టులారా ఎవరి కోసం ఈ వారోత్సవాలు, ఎందుకు కట్టాలి స్థూపాలు అంటూ ర్యాలీ నిర్వహించారు.

## ఆస్తి పన్ను చెల్లించిన వారికి జప్తు నోటీసులు అందజేత



గాజువాక, మార్చి 19, మేజర్ న్యూస్

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ గాజువాక జోన్ 6 పరిధిలో ఆస్తి పనులు చెల్లించిన వారికి జప్తు నోటీసులను అందజేశారు. బుధవారం నాడు పన్నులు వసూల్లో భాగంగా జీవీఎంసీ గాజువాక జోన్ 6 జోనల్ కమీషనర్ బుద్ధ రామ శేషాద్రి, అసిస్టెంట్ కమీషనర్ సి.హెచ్.రామనారాయణ ఆధ్వర్యంలో బీసీ రోడ్డు నందు ఆస్తి పన్ను బకాయిదారులతో మాట్లాడి ఆస్తి పన్నులను, అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న వాటికి స్థల యజమానులతో ఖాళీ జాగా పన్నును కట్టించారు. జోన్ -6 లో ఇంటి పన్ను బకాయి ఉన్న 63వ వార్డ్ లో బి.సి రోడ్డు ప్రాంతంలో పన్ను బకాయిదారుల ఇంటి కొళాయిలను డిస్కనెక్ట్ చేశారు. ఎస్. శాంత రావు 1,16,212 ఆర్య వైశ్య గురుమూర్తి వాసవి కళ్యాణమండపం మెహర్ నగర లో ఆస్తి పన్ను 7,07,084 చెల్లించకపోవడం చేత జప్తు నోటీసులను అందజేశారు. దానికి తక్షణమే స్పందించిన బకాయిదారుల సాయంత్రం లోపు పన్ను చెల్లిస్తాం అని హామీ ఇచ్చినట్లు జోనల్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శేషాద్రి , అసిస్టెంట్ కమిషనర్ సి.హెచ్ రామనారాయణ మాట్లాడుతూ గాజువాక జోనల్ కార్యాలయం ప్రజలందరూ వార్షిక ఆస్తి, నీటి పన్నులను త్వరితగతిన చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ ఎమ్. శ్రీకాంత్, ఆర్ ఐ రెడ్డి మోహన్ సచివాలయం అడ్మిన్స్, జీవీఎంసీ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు దారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి తాసిల్దార్ అంబేద్కర్

పరవాడ మార్చి 19 మేజర్ న్యూస్

మండలంలో తెల్ల రంగు రాసిన కార్డులు కలిగిన కుటుంబ సభ్యులు భారీ యొక్క ఆధార్ కార్డులతో సమీపంలో ఉన్న రేషన్ డిపోల్లో ఈ కేవైసీ చేయించుకోవాలని తాసిల్దార్ అంబేద్కర్ ఒక ప్రకటనలో కోరారు. రేషన్ కార్డ్ దారులు మార్చి 31వ తేదీలోగా ఈ కేవైసీ చేయించుకొని ఎడల ఏప్రిల్ నెల నుండి వారికి రేషన్ సరుకులు ఇవ్వబడవని తెలిపారు కావున తప్పనిసరిగా రాసి రేషన్ కార్డు కలిగిన వారందరూ కూడా సమీప రేషన్ డిపోల్లో ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని కోరుతున్నామని అన్నారు.

## చోరి కేసులో ముద్దాయి అరెస్టు బుల్లెట్ స్వాదీనం

నర్సీపట్నం మార్చి 19 మేజర్ న్యూస్:



నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపిన వివరాల ప్రకారం బుల్లెట్ దొంగతనం చేసిన ముద్దాయిను అరెస్టు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. వివరాలు ప్రకారం మేకల హరి కిరణ్ పందు %ం/శీ% లేట్ రాము, వయసు 19 సం రాలు, కులం ఎస్టి ఎరుకుల, సెంట్రింగ్ వర్క్స్ %తీ/శీ% మేదరి వీధి,%ఖణ% పేట, గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా అను ముద్దాయిను మంగళవారం మధ్యాహ్నం న 13.50 గం.లకు మధ్యవర్తుల సమక్షంలో నర్సీపట్నం టౌన్ పోలీస్ వారు అరెస్టు చేసి, బుల్లెట్ దొంగతనం చేసిన అతని వద్ద ఉన్న %ూా40జుచీ%-9332 రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగిన నలుపు మరియు ఎరుపు రంగు రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ ను చోరీ ఆస్థిగా గుర్తించి వశపరుచుకొని, అతనిని రిమాండ్ కు తరలించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఆశీలు వేలం పాటలో టిడిపి నేతతో 'కమిషన'ర్ కుమ్మక్కు..

**-ఆశీలు వేలం పాటకు..ఎవర్ని రానివ్వకుండా సిండికేట్ చేసిన టిడిపి నేత.-కొందరు మీడియా ప్రతినిధులకు తాయిలాలు అందజేత.-కమిషనర్ తీరుపై మండిపడుతున్న ప్రజా సంఘాలు.-అవినీతిమయంగా మారిన పలాస మున్సిపల్ కార్యాలయం.-చేతులు తడపనిదే పనులు కావడం లేని వైనం..-మున్సిపల్ వేలం పాటలు రద్దు చేయాలంటూ స్థానికులు డిమాండ్.**




పలాస,మార్చి 19,మేజర్ న్యూస్.

2025-26 ఆర్థిక సంవత్సరానికి పలాస కాశీబుగ్గ పురపాలక సంఘానికి సంబంధించి బహిరంగ మార్కెట్ ఆశీలు వేలం పాటను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ వేలంపాటలో పలాస కు చెందిన జోగ మల్లేష్ 16 లక్షల రూపాయలు కు వేలంపాటను దక్కించు కున్నారు.అలాగే జంతువధ శాలను నిర్వహించు (కమేల) పాటను అబ్దుల్ రాజేష్ ఖాన్ అత్యధికంగా 50 వేల రూపాయలకు పాటను దక్కించుకున్నారు.ఈ వేలం పాటను మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు నిర్వహించారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఆశీలు పాట జరగాలంటే కొన్ని నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలి. కాని మున్సిపల్ కమీషనర్ సాక్షిగా వేలం పాటదారులకు సిండికేట్ గా మార్చి కేవలం ఇద్దరు వ్యక్తులతో నామినేషన్లు వేయించి అధికార పార్టీ నాయకులకు ఆశీలు వేలం పాటను కట్టబెడ్డంతో పలు విమర్శలకు తావిస్తోంది.సిండికేట్ విధానానికి విరుద్ధంగా పనిచేయాల్సిన అధికారులే వారిని ప్రోత్సహించడంతో పలాస కాశీబుగ్గ జంట పట్టణ వాసులు ముక్కున వేలేసుకుంటున్నారు.గత నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పడికీ మార్పుకు ఒరవడి పలుకుతున్నామని చెబుతున్న అధికారులు మళ్లి కూటమి ప్రభుత్వంలో ఇదే ఒరవడి కొనసాగించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మార్కెట్ ఆశీలపాటలు కమీషనర్ ఆద్వర్యంలో నిర్వహించగా..ఈ వేలం పాటలో ఇద్దరు మాత్రమే పాల్గొనడం జరిగింది.అందులో పిడుగు పాపారావు 15.90 లక్షల రూపాయలుకు పాటపాడగా జోగ మల్లేష్ 16 లక్షల రూపాయలకు పాట పాడగా గత ఏడాది కి మించి పది వేల రూపాయలు ఎక్కువ పాట పాడి జోగ మల్లేష్ దక్కించుకున్నట్లు కమీషనర్ ప్రకటించారు. అయితే కమీషనర్ కూటమి ప్రభుత్వ నాయకులకు అనుకూలంగా ప్రవర్తిస్తుండడంతో ఇటీవల కేంద్ర,రాష్ట్ర మంత్రులు కమీషనర్ రామారావు పై ప్రశంసంలు జల్లు కరిపించడంతో మార్కెట్ ఆశీల పాటలతో పాటు పలువురు టిడిపికి చెందిన కాంట్రాక్టర్లుకు అభివద్ధి పనులు అప్పగించి అధికార పార్టీ మన్ననలు కమీషనర్ పొందుతున్నట్లు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.కమీషనర్ తీరుపై ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి.ఈ మున్సిపల్ ఆశీల వేలం పాటను రద్దు చేయాలంటూ స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు,మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్ తో పాటు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## జిరాయితీ భూములపై అసత్య కధనాలు.

**-రెవెన్యూ అధికారులకు బాధ్యులను చేయడం సరికాదు.-నిందలు మోపిన వారిపై చట్టపరమైన చర్యలు.-పలాస తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి.**



పలాస,మార్చి 19,మేజర్ న్యూస్.

పలాస మండలంలో ముఖ్యంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో జిరాయితి భూములపై ఈ మధ్యకాలంలో అసత్య కథనాలు ప్రచురితమవుతున్నాయని,అందుకు రెవెన్యూ అధికారులకు బాధ్యులను చేయడం సరి కాదని,నిందలు మోపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పలాస మండల తహసిల్దార్ టి కల్యాణ చక్రవర్తి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ పలాస మండలం శాసనం గ్రామం కోర్టు ఎదురుగా ఉన్న భూమిపై సోషల్ మీడియా కొన్ని సామాజాక మాధ్యమాలలో పలు అసత్య కథనాలు విడుదల చేసి దానికి తాహసిల్దారు బాధ్యులుగా చేర్చి పలు కథనాలు వెలువడుతున్నాయిని దీనిపై తాను మానసింగంగా కృంగిపోతున్నాని అందుకోసం బుధవారం తన వద్దకు వచ్చిన విలేకరులతో తాను ఆవేదన పంచుకుంటున్నానని,దానికి తగిన వివరాలు పురాతన రికార్డులు తిరగేసి వారికి చూపించి వివరాల అందించానని తెలిపారు.పలాస కోర్టు ఎదురుగా 191/3 శాసనం గ్రామం రీసర్వే అనంతరం ఎల్పే నెం 317లో ఉన్న 85 సెంట్లు జిరాయితి స్థలం బల్ల వాసుదేవు పేరున ఉందన్నారు.1958 సర్వేలో అక్కడ జిరాయితీ భూమిగా రికార్డులులలో ఉందన్నారు.ప్రైవేటు వ్యక్తులు వారి భూములను ఏమి చేసుకున్న తమకు సంభందం ఉండదని,కాని కొంత మంది రివెన్యూ అధికారులపై నిందలు వేయడం సరికాదన్నారు.జిరాయితీ భూములపై రివెన్యూ సిబ్బంది ఎటువంటి అజమాయిషి ఉండదని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. తమపై అభియోగాల చేసిన వారిపై,తప్పుడు పనులకు పాల్పడని తనపై నిందలు మోపిన వారిపై చట్ట పర్యంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి హెచ్చరించారు

## వైసిపి నేతలతో జగన్ భేటీ..

నరసన్నపేట మార్చి 19 మేజర్ న్యూస్ :



తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ ను మర్యాదపూర్వంగా కలిసిన జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, శ్రీకాకుళం జిల్లా నేతలు ఆప్యాయంగా పలకరించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ జిల్లా రాజకీయాల గురించి చర్చించారు. ఓటమి ప్రభుత్వం మోసపూరిత విధానాలతో ప్రజలను మోసం చేస్తుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా నేతలకు జగన్ సూచించారు.

## చిత్తడి నేలలను పరిరక్షించుకోవాలి

### -జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 19, మేజర్ న్యూస్

జిల్లాలోని చిత్తడి నేలలను పరిరక్షించుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 'చిత్తడి భూముల పరిరక్షణ, నిర్వాహణ' అనే అంశంపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పేస్ అప్లికేషన సెంటర్ (ఎస్ఏసీ) నివేదిక ప్రకారం జిల్లాలో 951 చోట్ల చిత్తడి నేలలున్నాయన్నారు. వాటిలో సహజంగా ఏర్పడిన జలాశయలు ఎన్ని ఉన్నాయి మరియు మండలాల వారీగా చిత్తడి నేలల డేటా ను సేకరికంచి నివేదిక ను ఇవ్వాలని డి ఎఫ్ ఓ ను ఆదేశించారు, చిత్తడి నేలలను పరిరక్షించాల్సిన బాధ్యత ఆయాశాఖల అధికారులపై ఉందన్నారు. ఇందుకోసం మండలస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కమిటీ సభ్యులు గా తహసీల్దార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, ఈ ఓ పి ఆర్డి ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు ఈ సమావేశంలో అనకాపల్లి, నర్సీపట్నం ఆర్ డి ఓ లు షేక్ అయిషా, వి.రమణ, జిల్లా అటవీశాఖ అధికారి ఎం సామ్యూల్, జిల్లా ఉప అటవీ శాఖ అధికారి ఎ సునీల్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా సర్వే సహాయ సంచాలకులు ఎస్ రాజా గోపాల్, అనకాపల్లి ట్రాఫిక్ డీఎస్పీ వి మోహన్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్, అనకాపల్లి, యలమంచలి, నర్సీపట్నం మున్సిపాల్ కమీషనర్లు, ఫారెస్ట్ రేంజర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి

### -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్.




పరవాడ, మార్చి 19, మేజర్ న్యూస్:

.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం గొర్లి వాని పాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని , ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కార్మికులునినాదాలు చేశారు. అనంతరం గని శెట్టి మాట్లాడుతూ రూ 600 రోజుకి వేతనం చెల్లించాలని పే స్లిప్పులు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో కూలీల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చేల్లించడం లెదన్నారు గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు దింతో ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి కూలీలను తర్వాత చెల్లిస్తున్నారని తెలిపారు, 40 శాతం సమ్మర్ ఎలవెన్సులు అధికంగా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంటు, మంచినీరు, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తట్టా, పారా, గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. రవాణా చార్జీలు కూడా ఎత్తివేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కార్మికులు అడ్డుకోవాలని గని శెట్టి పిలుపునిచ్చారు. కేటాయిస్తున్న నిధులు కూడా 2019- 20 లో 71 వేల కోట్లు కేటాయించగా 2024 కి వచ్చేసరికి పెంచకపోగా రూ 68వేల కోట్లకు తగ్గించారు. ఉపాధి హామీ కార్మికులు ఐక్యంగా పోరాడి పథకాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలి రెడ్డి. అప్పారావు, ఏ వరలక్ష్మి, మనీ, పార్వతి, ఉమా, అప్పల నరసింహ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పి.భీమవరం లో చీడ పీడల నివారణ పై అవగాహన




బుచ్చయ్యపేట, మార్చి 19, మేజర్ న్యూస్:-

రైతులు వరి పంటలో చీడ పీడల నివారణకు జిగురు అట్టలు వినియోగించాలని ఆచార్య ఎన్ జి రంగా విశ్వావిద్యాలయం కింజరాపు ఎర్రం నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. బుధవారం బుచ్చయ్య పేట మండలం పి.భీమవరం లో అనకాపల్లి జిల్లా కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ రాజ్ కుమార్, టి ఓ టి డాక్టర్ కిషోర్ పర్యవేక్షణ లో గ్రామీణ వ్యవసాయం పని అవగాహన, అనుభవం కార్యక్రమం లో భాగంగా (ఎచ్చెర్ల) కింజరాపు అచ్చం నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు చీడపీడల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతులకు అవగాహన కల్పిస్తూ వరి పంటలో చీడ పీడలు నివారణకు జిగురు అట్టలు వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా వరిపంటలో దోమ పోటు ఎక్కువగా ఉంటుంది కాబట్టి రైతులు జిగురు అట్టలు వినియోగించు కోవాలని సూచించారు.అలాగే రైతులు సులభంగా ఇంట్లో ఆముదం, తుమ్మ జిగురు తో అట్టలు తయారు చేసుకోవచ్చని తెలిపారు. కాబట్టి అధిక ఖర్చు లేకుండా చీడ పీడల నివారణకు రైతులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కళాశాల విద్యార్థులు డి. ప్రసన్న,హరికప్రియ, హేమలత, మమత, ప్రశాంతి రైతులు పాల్గొన్నారు.

## లింగంపేట నూకాలమ్మ తల్లి గరగలు ఊరేగింపు

### -ఆలయ కమిటీ చైర్మన్" కొడమంచిలి వరలక్ష్మి"

గొలుగొండ మార్చి 18 మేజర్ న్యూస్



గొలుగొండ మండలంలో లింగంపేట గ్రామంలోఈనెల 28నుండి జరిగే గ్రామ దేవత లింగంపేట నూకాలమ్మ ఉత్సవాల ప్రారంభోత్సవ సందర్భంగా బుధవారం లింగంపేట గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ కొడమంచిలి వరలక్ష్మి ఆధ్వర్యంలో నూకాలమ్మ తల్లి గరగలు తీసి ఊరేగింపు నిర్వహించారు. గ్రామఆచారం ప్రకారం ఉత్సవాలకు పది రోజులు ముందుగా గరగలకు గ్రామస్తులంతా పూజలు నిర్వహించి ముందుగా గొలుగొండ పంపిస్తారు. అనంతరం గొలుగొండ గ్రామంలో గరగలు ఊరేగింపు జరిగిన తర్వాత మండలానికి చుట్టుప్రక్కల ఉన్న కొయ్యూరు చింతపల్లి నర్సీపట్నం గూడెం కొత్త వీధి తదితర మండలాలకు ఉత్సవాల ప్రచారం నిమిత్తం గరగల ఊరేగింపు జరుగుతుంది. ఈ సందర్భంగా లింగంపేట గ్రామంలో ఉదయాన్నే ప్రజలంతా గరగలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి సాగనంపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మరిసా వెంకటరమణ, మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, గింజర్తి మాజీ సర్పంచ్ గెడ్డం సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ లంక సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటరీ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గోలకొండ శ్రీకాంత్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్, నూకాలమ్మ దేవస్థానం డైరెక్టర్లు ఎర్రా నాగేశ్వరరావు, కొప్పోజు లక్ష్మి, మిడతన రత్నం, ఆలయ అర్చకులు గోలకొండ త్రిమూర్తుల, గోలకొండ కుటుంబీకులు లతో పాటుగా పలువురు టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్థాయి కన్వర్జేన్స్ మీటింగు

సారవకోట, మార్చి 19, మేజర్ న్యూస్

సారవకోట మండలం ప్రజా పరిషత్ సమావేశం మందిరం వద్ద ప్రకృతి వ్యవసాయం పై ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై మండల స్థాయి కన్వర్జేన్స్ మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ అమలు చేస్తున్న గ్రామలలో ప్రతీ రైతు కుటుంబం యొక్క జీవనోపాధాలు మెరుగుపరచడానికి వచ్చే తొలకరి వర్షాలకు ముందుగా నవధాన్యాలు సాగు చేయడం, ఏటీఎం, ఏ గ్రేడ్ మోడల్ , ప్రతి రైతు ఇంటి వద్ద కిచెన్ గార్డెన్స్ వేయించడానికి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ చేయడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్. రేవతి గారు ఫీల్డ్ కేడర్స్ ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకట్రావు గారు, మండల మహిళా సమాఖ్య ఏపిఎం శ్రీనివాస్ గారు, ట్రైనింగ్ అసోసియేట్ గోవింద్ రెడ్డి గారు, మాస్టర్ ట్రైనర్ తోట రమణ గారు మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్స్, మండల మహిళా సమాఖ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

### రసాయన ఎరువులతో పంటలు వద్దు

## ఆరోగ్యానికి హానికరం

సారవకోట, మార్చి 19, మేజర్ న్యూస్:

రసాయన ఎరువులతో ప్రస్తుతము రైతులు వివిధ రకాల పంటలు పండిస్తున్న పంటలు వలన మనసుల యొక్క జీవనం కాలం తగ్గిపోవడంతో పాటు అనేక అనారోగ్యాలకు రోగాలకు గురి అవుతున్నందున పూర్వం మాదిరే పద్ధతులు పాటించి కృత్రిమ వ్యవసాయం చేస్తే నేల సారవంతంగా ఉండి పండించిన పంటలు తో తినే ఆహారం విషపూరితము



కాకుండాఆహారం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని ఈ పద్ధతిని రైతులు అవలంబించి ముందుగా నవధాన్యాలు తయారు చేసే పొలంలో చల్లి పండించాలని డిపిఎం పీ రేవతి తెలియజేశారు వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం ప్రకృతి వ్యవసాయం చేసిన గ్రామాలలో రైతుల వద్దకు వెళ్లి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని వీటి ప్రణాళికల కోసం సారవకోట మండల సమావేశ భవనంలో వివిధ అనుబంధ శాఖల సమన్వయ మండల స్థాయి సమావేశము బుధవారం నిర్వహించారు ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి కే సిహెచ్ వెంకట్రావు డీఆర్డీఏ నుండి ఏపిఎం ఈశ్వరరావు స్థానిక ఏపిఎం శ్రీనివాస్ బాబా ప్రకృతి వ్యవసాయ శిక్షణ అసోసియేట్ పి గోవింద్ రెడ్డి మాస్టర్ ట్రైనర్ టి రమణ వెలుగు సీసీలు గ్రామ వ్యవసాయ సహాయకులు వివో ఎ లు ఎమ్మెస్ లు ఏపీ సి ఎన్ ఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ ప్రకృతి ఫార్మింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.

## రహదారుల అప్గ్రేడేషన్ కొరకు సీఎంకి వినతి పత్రాలు అందజేసిన ఎంపీ కలిశెట్టి



రణస్థలం, మార్చి 20, మేజర్ న్యూస్:

విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఇటీవల కేంద్ర రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ హైవేస్ మంత్రివర్యులు నితిన్ గడ్కారీని మర్యాద పూర్వకంగా కలసి, విజయనగరం పార్లమెంటు పరిధిలో ఉన్న క్రింద పొందుపరిచిన పలు రకాల రోడ్ అప్గ్రేడేషన్ సమస్యలపై రెప్రెజెంటేషన్ చేశారు.

## మానవత్వం చాటుకున్న ఆర్టీసీ డిపో సిబ్బంది



శృంగవరపుకోట, మార్చి 19, మేజర్ న్యూస్

స్థానిక ఆర్టీసీ డిపోలో ఆన్ కాల్ డ్రైవర్ గా పని చేసి అనారోగ్యంతో ఇటీవల మరణించిన మండలంలోని బొడ్డవర గ్రామానికి చెందిన బి. పొలారావుకి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. పిల్లలు చిన్న వారిగా ఉండగా ఇంటి పెద్ద అయిన పొలారావు కాలం చేసినందున కుటుంబానికి ఆర్థికముగా సాయ పడాలానే సదుద్దేశ్యం తో డిపో మేనేజర్ కె. రమేష్ ఆధ్వర్యంలో డిపో సిబ్బంది అందరిని సమావేశ పరచి తనతో సహా సిబ్బంది అందరితో వారి వారి స్వేచ్ఛా సమ్మతిని సహాయం ప్రకటింప చేసి మొత్తం 60,000 రూపాయలు సేకరించి పోస్ట్ ఆఫీస్‌లో పొలారావు పిల్లల పేరున ఫిక్సడ్ డిపాజిట్ చేయించి బాండ్ లు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో బుధవారం అందజేశామన్నారు. ఈ సహాయం చేసిన బక్కునాయుడు పేట మోడల్ స్కూల్ సిబ్బంది – విద్యార్థులు,ఆన్ కాల్ డ్రైవర్లు, గ్రౌండ్ బుకింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, గ్యారేజ్, ఆఫీస్, పొరుగు సేవలు మరియు ట్రాఫిక్ సిబ్బందకి డిపో మేనేజర్ ధన్యవాదాలు తెలియజేశారు.

## మెళియాపుట్టిలో ఐవిఆర్ఎస్ కాల్స్ పై అవగాహన

మెళియాపుట్టి. మార్చి 19. మేజర్ న్యూస్ :

మెళియాపుట్టి మండల పరిధిలో పరుశురాంపురం గ్రామపంచాయతీ లో ఐవిఆర్ఎస్ కాల్స్ అభిప్రాయ సేకరణ పై బుధవారం కార్యదర్శి శివాజీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెత్త సేకరణ క్లాప్ మిత్ర నిర్వహణపై ప్రభుత్వం ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తుందన్నారు. ప్రజలకు దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.



### ధాన్యం కొనుగోలులో

## టిడిపి నాయకుల హస్తం

**వారు చెప్పిన వారికే ధాన్యం కొనుగోలు**

**వైకాపా మండల అద్యక్షుడు హేమసుందరరాజు**



కోటబొమ్మాళి, మార్చి 19, మేజర్ న్యూస్:

తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు చెప్పిన రైతులకే రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు టార్గెట్ ఇస్తున్నారని, మిగిలిన రైతులకు టార్గెట్ అపిపోయిందని చెబుతున్నారని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అద్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. ఆయన బుధవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ ఖరీఫులో రైతులు పండిరచిన వరి సాగును రైతుభరోసా కేంద్రాల ద్వారా అమ్ముకోవాలంటే స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు చెప్పిన వారికే అధికారులు కొనుగోలు చేయటంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో ఏ ప్రజాప్రతినిధి అవసరం లేకుండా పండిరచిన పంటను రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులు ధ్కెర్యంగా అమ్ముకొనేవారని, ప్రస్తుతం అ పరిస్థితి లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఏ చిన్న పని కావాలన్న మీ పంచాయతీ టీడీపీ నాయకులు చెబితే చేస్తామని అధికారులు చెప్పడం చూస్తే అర్థమవుతుందన్నారు. ఇప్పటికే ఖరీఫులో రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయటానికి చాలా అలస్యం చేసిందని, ఇప్పుడు రైతు భరోసా కేంద్రాలకు టార్గెట్‌లు వచ్చాయంటే టీడీపీ నాయకులు చెప్పిన వారికే నమోదు చేస్తామనటం విడ్డూరంగా ఉందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులు పండిరచిన పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

## ఈ నెల 22న మండల సర్వసభ్య సమావేశం

కోటబొమ్మాళి, మార్చి 19, మేజర్ న్యూస్:

ఈనెల 22వ తేదీన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆద్వర్యంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హజరు కావాలని ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్ బుధవారం తెలిపారు. ఈ సమావేశానికి మీ శాఖకు సంబందించిన పూర్తి వివరాలతో అధికారులు హజరు కావాలని ఎంపీడీవో సూచించారు. ఈ సమావేశానికి హజరు కాని అధికారులకు క్రమశిక్షణ చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు సిఫార్సు చేయబడుతుందని ఆయన తెలిపారు.



## ఊడికలపాడులో ఘనంగా అమ్మవారి తిరువీధి కార్యక్రమం

కోటబొమ్మాళి, మార్చి 19, మేజర్ న్యూస్:

మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో బుధవారం శ్రీకొత్తమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్త, సర్పంచ్ నేతింటి అప్పలస్వామి చిన్నమ్మడు, వంధలాధిమంది భక్తులు, గ్రామస్థులచే వేదపురోహితులు సుసరాపు క్రిష్ణాబాబు ఆద్వర్యంలో మేళతాళాలలో, కోయి డాన్సులతో కొత్తమ్మతల్లిని ఊరేగింపుగా తిరువీధి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళ భక్తులు ప్రతి ఇంటి నుంచి ముర్రాటలు తీసుకువచ్చి అమ్మవారికి నీలాభిషేకం చేశారు. మధ్యాహ్నం 12



గంటలనుంచి సుమారు 5వేల మందికి అన్నప్రసాధ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మహిళ భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రవచన కారులు సనపల కరుణ్‌కుమార్, రమణమ్మలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మంచి వారదిగా పనిచేస్తాను

**- ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు**

రామభద్రపురం, మార్చి 19, మేజర్ న్యూస్

ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మధ్య వారదిగా పనిచేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి తనవం తు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి



తీసుకువెళతానని తెలిపారు. ముఖ్యంగా పీఆర్సీ సాధనలోను, ఇతర సవ ఎస్యలపరిష్కారంలోనూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ దిశగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని సూచించారు. తన గెలుపునకు పనిచేసిన ఉపాధ్యాయులు అందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బొప్పే రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడును దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ యూనియన్ నాయకులు సువ్వాడ వెంకటప్పలనాయుడు, డోకల రఘురాంనాయుడు, గున్నరాజు, గేదెల ముసలయ్య, వైఎల్. నాయుడు, చింతల వెంకటరావు, గంగాధరరావు, వసంతుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చీడివలస-సభక గ్రామాల్లో సమస్యల గుర్తింపు

అరకులోయ, మార్చ్19, మేజర్ న్యూస్:

మండలంలోని గన్నెల పంచాయతీకి చెందిన చీడివలస,సభక గిరిజన గ్రామాల్లోని సమస్యలను సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు వి.వి.జయ బుధవారం గుర్తించారు.సిపిఎం పార్టీ పిలుపుమేరకు గిరిజన గ్రామాల్లో వి.వి.జయ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు.మంచి నీటి సౌకర్యం,రహదారి సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆమె చెప్పారు.ప్రధానంగా ఈ గ్రామాల్లో ప్రతి సంవత్సరం మంచి నీటి ఎద్దడి ఏర్పడుతోందని, దీంతో గిరిజనులు గెడ్డలు, వాగులను ఆశ్రయించి కలుషిత నీటిని వినియోగించి అమాయక గిరిజనులు రోగాల బారిన



పడుతున్నారన్నారు.గిరిజనులు నిత్యం ఎదుర్కొంటున్న ఈ సమస్యల నుంచి వారిని గట్టెక్కించాలని ఆమె అధికారులు,పాలకులకు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు మంజూరు చేయాలని,గిరిజన మహిళలకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు వి.వి.జయ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు పి. రామన్న, గన్నెల పంచాయతీ గిరిజన నేత అప్పలస్వామి పాల్గొన్నారు.

## ఉద్యమ్ యాప్‌లో పరిశ్రమల రిజిస్ట్రేషన్లకు ఆహ్వానం

అరకులోయ, మార్చి19, మేజర్ న్యూస్:

ఉద్యమ్ యాప్‌లో పరిశ్రమల రిజిస్ట్రేషన్లలకు ఆహ్వానిస్తున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు అరకులోయ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఈనెల 20వ తేదీ గురువారం పరిశ్రమల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్నట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పరిశ్రమల సర్వేను గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు.ఈ సర్వేలో నమోదు చేయని యూనిట్లకు ప్రత్యేక వర్క్ షాప్ ద్వారా ఉద్యమ్ యాప్ లో రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందన్నారు.ఈ మేరకు ఫోన్, పాన్ కార్డుల నెంబర్లు,ఆధార్ కార్డులు,బ్యాంక్ ఖాతాల కాపీలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.ఉద్యమ్ యాప్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన రుణాలు బ్యాంకుల నుంచి పొందవచ్చని, అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రాయితీలు పొందేందుకు అవకాశం లభిస్తుందన్నారు.ఈ మేరకు వ్యాపారులు, పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే నిరుద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్ కోరారు.



## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మెలియాపుట్టి. మార్చి. 19. మేజర్ న్యూస్ :

మెలియాపుట్టి లో ఉన్న గాదింగల చెరువుకు పెద్ద పద్మాపురం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి కొత్త కనెక్షన్ ఏర్పాటుచేసి రైతులకు సాగునీరు అందించాలని మెలియాపుట్టి మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన.రాజశేఖర్ రెడ్డి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు విజయవాడలో కలిసి బుధవారం వినతిపత్రం



అందజేశారు. ఆయన మాట్లాడుతూ ....మెలియాపుట్టి మండల కేంద్రంలో అర్హులైన నిరుపేదలకు నివాస స్థలంతో పాటుగా ప్రభుత్వం నుండి ఇండ్లు మంజూరు చేయాలని, ఉద్దానం వాటర్ గ్రిడ్ నుండి, మెళియాపుట్టి రక్షిత మంచినీటి సరఫరాకు కొత్త కనెక్షన్ ఏర్పాటు చేసి నిరంతరాయంగా మంచినీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రాజా వీధి మరియు పొందర వీధి లో త్రాగునీరు వాటర్ స్కీం మరమ్మతులు ,మహేంద్ర తనయ నది నుండి , ఒడిస్సా సరిహద్దు ప్రాంతం భిన్నాల వరకు బీటీ రోడ్డు,ఎన్ ఎం రోడ్డు నుండి,కొత్త తాసిల్దార్ కార్యాలయం వెనుక వైపు నుండి కోనేటి చెరువు వరకు సిసి రోడ్ మంజూరు చేయాలని కోరారు.ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు చంద్రశేఖరరావు, బమ్మిడి భాస్కరరావు,విష్ణు ప్రసాద్ పండా, వరిసి శోభన్, దుక్క శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైవి.సుబ్బారెడ్డిను పరామర్శించిన ఎమ్మెల్యే రేగం

అరకులోయ, మార్చి19, మేజర్ న్యూస్:

రాజ్యసభ సభ్యుడు, వైయస్సార్ కాంగ్రె.స్ పార్టీ మాజీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డిను అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం,జెడ్పిటిసి శెట్టి.రోషిణి,వైసిపి రాష్ట్ర యువజన నాయకుడు కమ్మిడి.అశోక్ బుధవారం పరామర్శించారు.మాతృమూర్తిని కోల్పోయి, విషాదంలో మునిగిపోయి, తీవ్రంగా బాధపడుతున్న వైవి సుబ్బారెడ్డిను బాపట్ల జిల్లా, మేదరమెట్లలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శిం చారు. ఈ సంద ర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే, జెడ్పిటిసి, యువ నేత ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు.



## నారాయణపురం వెళ్ళుటకు రోడ్డు సదుపాయం కల్పించండి

శ్రీకాకుళం, మార్చి 19, మేజర్ న్యూస్

శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం మహాసింగి గ్రామ పంచాయతీ కి చెందిన కన్నయ్యగూడ గిరిజన గ్రామము. ఈ గ్రామానికి కనీసం ఇంత వరకు ఎటువంటి మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతూ దుర్భరమైన జీవితం అనుభవిస్తున్నారు. ఈ గ్రామములో చదువుకో వలసిన బడి ఈడు గల బాల బాలికలు 15 మంది వరకు ఉన్నారు. ఈ పిల్లలు బడికి పోవాలంటే ప్రక్క గ్రామం నారాయణపురం పాఠశాల కు వెళ్లి



చదువుకోవాలి కానీ కన్నయ్యగూడ నుండి నారాయణపురం పాఠశాల కు రావడానికి మార్గం ఉన్న రోడ్డు సదుపాయం లేక బడికి రాలేక ఊరికే పరిమితం అయిపోవుచున్నారు నిరాక్షరాస్యులుగా ఉంటున్నారు. ఈ గ్రామ గిరిజనలు మా గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించి మా పిల్లలు చదువుకోడానికి రోడ్డు సదుపాయం కల్పించి మా గ్రామాన్నికి న్యాయం చెయ్యండి అని ఎన్నోసార్లు స్పందన కార్యక్రమం లో కు వినత పత్రాలు, దరఖాస్తులు ఇవ్వడం జరిగింది అయినా ఇంత వరకు మా గ్రామానికి ఎలాంటి అధికారులు రాలేదు పర్యవేక్షణ చేయలేదు. మేము పడుచున్న బాధలు మేము అనుభవిస్తున్న కష్టాలు తెలిసికొని గిరిజన ఐక్య వేదిక నాయకులు చౌదరి. లక్ష్మీనారాయణ ( గిరిజన ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ) మా కన్నయ్యగూడ గ్రామాన్ని సందర్శించితిరి. మా గ్రామము యొక్క పరిస్థితి మొత్తం గిరిజన నాయకులకు విన్న వించడం జరిగింది. మేము అనుభవిస్తున్న కష్టాలు బాధలు ప్రత్యేక్షముగా చూసి మా గ్రామానికి మాకు భరోసా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వముతో అధికారులు తో మాట్లాడి మీ గ్రామానికి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసికొనుటకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో చౌదరి. లక్ష్మీనారాయణ (గిరిజన ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ) గిరిజనలు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు ఒక్క పూటబడులు

సారవకోట, మార్చి 19, మేజర్ న్యూస్:

అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న చిన్నారులకు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక పూట మాత్రమే నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేశారు 12 గంటలకు పోష్టాహారము అందించి విడిచి పెట్టాలని ఆదేశాల్లో ఉన్నాయి మే 31 వరకు నిర్వహిస్తారని ఆదేశాల్లో ఉన్నాయి ఈ ఆదేశానుసారం అంగన్వాడీ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పాటించాలని తెలియజేశారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు గైరా హాజరు

సారవకోట, మార్చే 19, మేజర్ న్యూస్:

సారవకోట మండలం సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ద్వితీయ భాష హిందీ పరీక్షకు 301 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఒక్కరు గైరహాజరైనట్లు అలాగే బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 173 మందికి 169 మంది పరీక్షలకు హాజరై నారని నలుగురు విద్యార్థులు గైరా హాజరై నారని మరియు బుధవారం రాష్ట్ర పరిశీలకులు మస్తానయ్య సార్వకోట పరీక్షా కేంద్రానికి వచ్చి పర్యవేక్షించినట్లు ఎంఈఓ ఎంవి రమణ బుధవారం తెలిపారు

## సునీత విలియమ్స్ మరిన్ని విజయాలు సాధించాలి

**మంత్రి అచ్చం నాయుడు**

సారవకోట, మార్చి 19, మేజర్ న్యూస్:

సునీత విలియమ్స్ మరిన్ని విజయాలు సాధించాలి మంత్రి అచ్చం నాయుడు సునీతా విలియమ్స్ గారు భూమిపైకి విజయవంతంగా చేరిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు గారు శుభాకాంక్షలు నాసా ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్ గారు మరియు బుచ్ విల్మోర్ గారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భూమికి సురక్షితంగా తిరిగి చేరడం భారతీయులందరికీ గర్వకారణం. దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో గడిపిన వీరు, స్పేస్ ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా సురక్షితంగా భూమికి వచ్చారు.లిఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూలి: “సునీతా విలియమ్స్ గారి అంకితభావం, శాస్త్రీయ పరిశోధనల్లో ఆమె అందించిన విశేష సేవలు విశేషమైనవి. భారత సంతతికి చెందిన వ్యోమగామిగా అంతరిక్ష అన్వేషణలో ఆమె చేసిన కృషి యువతకు ఆదర్శం. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను” అని తెలిపారు. అంతరిక్షంలో మహిళల ధైర్యాన్ని చాటిన సునీతా విలియమ్స్ రాబోయే తరాలకు ప్రేరణగా నిలుస్తారని మంత్రి గారు అన్నారు. సునీత విలియమ్స్ గారు గతంలో ఎన్నో రికార్డులు సృష్టించారని భవిష్యత్తులో ఆమె సేవలు అంతరిక్ష పరిశోధన రంగంలో ప్రగతికి దోహదపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు గారు ఆశాభావం వ్యక్తం చేశారు.

